తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
వరంగల్ - ఆదిలాబాద్
హన్మకొండ | జనగాం | ములుగు | నిర్మల్ | మంచిర్యాల
ప్రాంతీయ జయశంకర్ భూపాలపల్లి | కొమురం భీం అసిఫాబాద్
మహబూబాబాద్
సోమవారం | పేజీలు - 12

ప్రతి కుటుంబానికి ఆర్థిక భరోసానే
ఇందిరమ్మ బీమా లక్ష్యం

- కుటుంబ పెద్దకు అండగా నిలిచే బృహత్తర పథకం
- అర్హులైన ప్రతి కుటుంబం పథకంలో చేరాలి
- గ్రామాల్లో విస్తృతంగా అవగాహన కల్పించాలి
- ప్రజాప్రభుత్వం పేద, మధ్యతరగతి కుటుంబాల సంక్షేమానికి పెద్దపీట
- భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, (జనంసాక్షి): రాష్ట్రంలోని ప్రతి పేద, మధ్యతరగతి కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని అమలు చేసేందుకు చర్యలు చేపట్టిందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు (జీఎస్సార్) అన్నారు. కుటుంబ పెద్ద అకాల మరణంతో ఆ కుటుంబం ఆర్థికంగా ఇబ్బందులపాలై రోడ్డున పడకుండా అండగా నిలవడమే ఈ పథకం ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. ఆదివారం మొగుళ్లపల్లి మండల పరిధిలోని చింతలపల్లి, మొగుళ్లపల్లి, మేదరమెట్ల, గుడిపహాడ్, ఎల్లారెడ్డిపల్లి గ్రామాల్లో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకంపై నిర్వహించిన అవగాహన కార్యక్రమాలకు ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల ప్రజలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ.. పేద, మధ్యతరగతి కుటుంబాలకు భరోసా కల్పించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ బృహత్తర పథకానికి శ్రీకారం చుట్టిందన్నారు. కుటుంబంలో సంపాదించే వ్యక్తిని కోల్పోయినప్పుడు ఆ కుటుంబం ఎదుర్కొనే ఆర్థిక కష్టాలను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం ఈ పథకాన్ని రూపొందించిందని వివరించారు. ప్రతి కుటుంబం ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకంలో చేరి ప్రయోజనం పొందాలని ఎమ్మెల్యే సూచించారు. గ్రామాల్లోని అర్హులైన ప్రతి ఒక్కరికీ పథకం వివరాలు తెలియజేయడంతో పాటు, ఎవరూ అవగాహన లోపంతో అవకాశాన్ని కోల్పోకుండా అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని కోరారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయడంలో ప్రజాప్రతినిధులు, అధికారుల పాత్ర కీలకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో ఆయా గ్రామాల స్థానిక ప్రజాప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



అర్హులైన ప్రతి కుటుంబానికి బీమా పథకం
ప్రయోజనం అందేలా చర్యలు తీసుకోవాలి

నమోదు ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లకు తావివ్వొద్దని అధికారులకు ఆదేశం

దుగ్గొండి, నవంబర్ 22(జనంసాక్షి): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం నమోదు ప్రక్రియను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదివారం గిర్నిబావిలో క్షేత్రస్థాయిలో విస్తృతంగా తనిఖీ చేశారు. జిల్లాలోని పలు, గ్రామాల్లో ఏర్పాటు చేసిన నమోదు కేంద్రాలను సందర్శించి, పథకం అమలు తీరును, అర్హులైన లబ్ధిదారుల వివరాల సేకరణ, నమోదు ప్రక్రియను పరిశీలించారు. దుగ్గొండి మండలం గిర్నిబావి, గీసుకొండ మండలం మచ్చాపూర్ గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో ఏర్పాటు చేసిన ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం నమోదు కేంద్రాలను కలెక్టర్ తనిఖీ చేశారు. నమోదు కేంద్రాల్లో అందుబాటులో ఉన్న సౌకర్యాలు, సిబ్బంది పనితీరు, లబ్ధిదారుల నుంచి వివరాల సేకరణ, దరఖాస్తుల నమోదు తదితర అంశాలను పరిశీలించారు. నమోదు కోసం వచ్చే అర్హులైన కుటుంబాలకు అవసరమైన సమాచారం అందించాలని, పథకానికి సంబంధించిన సందేహాలను నివృత్తి చేయాలని సూచించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఈ పథకం ద్వారా అర్హులైన ప్రతి కుటుంబానికి ఆర్థిక భద్రత కల్పించడమే లక్ష్యమని పేర్కొన్నారు. అర్హత కలిగిన కుటుంబాలకు ఎవరూ పథకం ప్రయోజనాలు అందించడమే లక్ష్యంగా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు. నమోదు ప్రక్రియలో లబ్ధిదారుల వివరాలను జాగ్రత్తగా పరిశీలించి, ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా పారదర్శకంగా నమోదు చేయాలని సూచించారు. క్షేత్రస్థాయిలో నమోదు ప్రక్రియను నిరంతరం పర్యవేక్షించాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.ఈ పరిశీలనలో జిల్లా కలెక్టర్ తో దుగ్గొండి ఎంపీడీవో లెక్కల అరుంధతి, తహసిల్దార్ ముసుకు సమ్మక్క రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



శ్రీ భద్రకాళి అమ్మవారి ఆలయంలో భక్తుల సందడి

- దర్శించుకున్న త్రిపుర గవర్నర్ ఇంద్రసేనారెడ్డి, శ్రీశ్రీశ్రీ రామానుజ చిన్న జీయర్ స్వామి

వరంగల్ ఈస్ట్ నవంబర్ 22 (జనం సాక్షి) : వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళీ దేవస్థానాన్ని ఆదివారం త్రిపుర రాష్ట్ర గవర్నర్ నల్లు ఇంద్రసేనా రెడ్డి సందర్శించారు. ఆలయానికి విచ్చేసిన గవర్నర్ కి ఆలయ ఈ.ఓ రామల సునీత, ధర్మకర్తలు శ్రీయుతులు గాదె శ్రవణ్ కుమార్ రెడ్డి, కమటం వేణుగోపాల్, మయూరి రామేశ్వర్‌రావు, వల్లూరి పవన్ కుమార్, కారెంగుల సురేష్ బాబు, మిగతా 10లో..

కేడల సునీల్ కుమార్‌కు గౌరవ డాక్టరేట్

సామాజిక, విద్యా, పర్యావరణ రంగాల్లో సేవలకు సోక్రటీస్ సోషల్ రీసెర్చ్ యూనివర్సిటీ పురస్కారం

వరంగల్ ఈస్ట్, నవంబర్ 22 (జనం సాక్షి) : నగరంలోని 42వ డివిజన్ రంగశాయిపేటకు చెందిన ప్రముఖ సామాజికవేత్త కేడల సునీల్ కుమార్‌కు అరుదైన గౌరవం దక్కింది. సామాజిక సేవా రంగంలో ఆయన చూపుతున్న ఆసక్తి, సమాజం పట్ల బాధ్యతాయుతమైన ఆలోచనా విధానం, ప్రజా సంక్షేమం పట్ల నిబద్ధతను గుర్తిస్తూ ఢిల్లీలోని సోక్రటీస్ సోషల్ రీసెర్చ్ యూనివర్సిటీ ఆయనకు గౌరవ డాక్టరేట్‌ను ప్రదానం చేసింది. సామాజిక, విద్యా, పర్యావరణ రంగాల్లో సేవలను గుర్తించి ఈ గౌరవాన్ని అందించడం విశేషం. సమాజ అభ్యున్నతికి ప్రతి ఒక్కరూ తమవంతు బాధ్యతగా కృషి చేయాలనే భావనతో ముందుకు సాగుతున్న కేడల సునీల్ కుమార్‌కు ఈ గౌరవం లభించడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు. సామాజిక బాధ్యతను గుర్తు చేస్తూ, ప్రజల సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ పనిచేసే వ్యక్తులకు ఇలాంటి గుర్తింపులు మరింత ప్రోత్సాహాన్నిస్తాయని పలువురు అభిప్రాయపడుతున్నారు. సెప్టెంబర్ మాసంలో ఆయనకు 'హానరరీ డాక్టరేట్ అవార్డు ఇన్ సోషల్, ఎడ్యుకేషన్ అండ్



ఎన్విరాన్‌మెంట్'ను అందించారు. గౌరవ డాక్టరేట్‌తో పాటు సోక్రటీస్ సోషల్ రీసెర్చ్ యూనివర్సిటీ ట్రస్ట్‌లో అసోసియేట్ మెంబర్‌గానూ సభ్యత్వం కల్పించారు. దీంతో సునీల్ కుమార్‌కు వ్యక్తిగతంగా గౌరవం లభించడమే కాకుండా, ఆయన నివాస ప్రాంతమైన రంగశాయిపేటకు కూడా ప్రత్యేక గుర్తింపు దక్కినట్లయింది. ఈ సందర్భంగా కేడల సునీల్ కుమార్‌కు పలువురు ప్రముఖులు, మిత్రులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులు అభినందనలు తెలియజేస్తున్నారు. భవిష్యత్తులో మరిన్ని సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టి సమాజానికి తనవంతు సేవలందించాలని ఆకాంక్షించారు.

పాపయ్యపేటలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

అమీనాబాద్ సొసైటీ చైర్మన్ మొగిలి వెంకట్ రెడ్డి



చెన్నారావుపేట, నవంబర్ 22 (జనం సాక్షి): మండలంలోని పాపయ్య పేట గ్రామంలో బాధిత కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసినట్లు అమీనాబాద్ సొసైటీ చైర్మన్ మొగిలి వెంకట్ రెడ్డి తెలిపారు. నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సహకారంతో మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు ఉప్పరి కొమురయ్యతో కలిసి బాధిత కుటుంబాలకు ఆదివారం అందజేశారు. ముత్యాల శ్రీదేవికి రూ 14 వేల 500, అబ్బుదాసి పద్మకు రూ.14 వేల 500, బత్తిని సమ్మమ్మకు రూ 14 వేల చెక్కులు మంజూరు కాగా అందజేసినట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మజ్జిగ రాంబాబు, తాళ్ల సమ్మయ్య, వార్డు సభ్యులు కన్నం వెంకన్న, టేకుల స్వామి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు కన్నం కుమార్, మొర్రి వీరస్వామి, మాజీ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు కంచ ప్రభాకర్, అన్న కొమురయ్య, నాగయ్య, కంచ అశోక్, అశోక్, బాబు, తదితరులు పాల్గొన్నారు.

తప్పని సరిగా పల్స్ పోలియో చుక్కలు వేయించాలి

మండల సర్పంచ్ల పోరం అధ్యక్షులు..పి శ్రీధర్ రావు



ఎలుకతుర్తి నవంబర్ 22 జనం సాక్షి ఎల్కతుర్తి మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాలలో అప్పుడే పుట్టిన పిల్ల నుండి ఐదేళ్ల లోపు పిల్లలకు పల్స్ పోలియో చుక్కలు తప్పకుండా వేయించాలని మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు పుల్లూరి. శ్రీధర్ రావు అన్నారు వారు తన గ్రామ పంచాయతీలో పోలియో చుక్కలను ప్రారంభించి మాట్లాడారు రాబోయే రోజుల్లో పిల్లలకు ఎలాంటి వ్యాధులతో పాటు .పోలియో రాకుండా ముందు జాగ్రత్త గా పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలని ఈ సందర్భంగా ఆన్నారు ఈ కార్యక్రమములో ఏల్కతుర్తి మండల సర్పంచుల పోరం అధ్యక్షులు శ్రీధర్ రావుతో పాటు పి.ఎస్ మెడికల్ ఆఫీసర్ డా:రాజశేఖర్ సూపర్వైజర్ రామ్ చందర్ అంగన్వాడీ టీచర్లు ఆశా కార్యకర్తలు ఉన్నారు.

కాపర్ వైర్ కోసం దొంగల వేట రైతులు జేర భద్రం



ఎల్క తుర్తి నవంబర్ 22 జనం సాక్షి : ఎల్క తుర్తి మండల పరిధిలోని వివిధ వ్యవసాయ బావుల వద్ద కాపర్ వైర్ల కోసం దొంగలు మోటార్లను ఎత్తుకుపోతున్నట్టు రైతులు తెలిపారు వ్యవసాయ బావుల వద్ద కెనాల్ ప్రాంతాల్లో మోటర్ లను వాటితో పాటు స్టాటర్ వైర్లను ఎత్తుకెత్తున్నట్లు రైతులు ఆరోపణలు చేస్తున్నారు ఇటీవలే ఎల్క్ తుర్తి శివారులో ఉన్న బండ వాసుదేవా రెడ్డి కి సంబంధించిన గుర్తు తెలియని వ్యక్తులు స్టటర్ కు పెట్టిన వైర్ తో పాటు మోటర్ ను దుండగులు ఎత్తుకెళ్లినట్లు వారు తెలిపారు వారితో పాటు మండల కేంద్రంలోని కొంతమంది రైతుల పోలాల వద్ద ఉన్న విద్యుత్ మోటార్లు సైతాము ఎత్తుకెళ్లారని వారు ఈ సందర్భంగా తెలుపగా రైతులు దొంగల నుండి అప్రమత్తంగా ఉండాలని వారు సూచించారు ఈ విషయాన్ని స్థానిక పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేయనున్నట్లు బండ వాసుదేవా రెడ్డి , రమణ రెడ్డి, విజేందర్ రెడ్డి తెలిపారు,

గ్రామపంచాయతీ కారోబార్ తండ్రి మృతి

నివాళులర్పించిన చెన్నారావుపేట గ్రామ సర్పంచ్ కంది శ్వేత కృష్ణ చైతన్య రెడ్డి



చెన్నారావుపేట, నవంబర్ 22 (జనం సాక్షి): చెన్నారావుపేట గ్రామ కారోబార్ కుసుమ సురేష్ తండ్రి కుసుమ మల్లయ్య (65) అనారోగ్యంతో శనివారం మృతి చెందాడు. ఆదివారం చెన్నారావుపేట గ్రామ సర్పంచ్ కంది శ్వేత కృష్ణ చైతన్య రెడ్డి కుసుమ మల్లయ్య మృతదేహంపై పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం మృతుడి భార్య సుగుణ, కుమారుడు సురేష్ ను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఆమె వెంట గ్రామపంచాయతీ కార్యదర్శి సుప్రజ, వార్డు సభ్యులు, గ్రామపంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథక నమోదు కేంద్రాన్ని ప్రారంభించిన కలెక్టర్



వరంగల్ ఈస్ట్, నవంబర్ 22(జనం సాక్షి) తెలంగాణలోని ఎనుముల రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని అర్హులైన వారందరూ వినియోగించుకోవాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారద కోరారు. ఆదివారం 42 వడివిజన్ రంగశాయిపేట లోని మహిళా స్వశక్తి భవన్లో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం నమోదు కేంద్రాన్ని 42వ డివిజన్ మాజీ కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్ తో కలిసి వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారద ప్రారంభించినారు. ఈ సందర్భంగా డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ ఈ పథకం ద్వారా కుటుంబంలో కుటుంబ యజమాని మరణిస్తే వారి కుటుంబానికి 5 లక్షల రూపాయల జీవిత బీమా వర్తిస్తుందని అన్నారు. ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ద్వారా కుటుంబ యజమాని మరణిస్తే వారి కుటుంబ సభ్యులకు ఆర్థికంగా భరోసా కల్పించాలన్న మంచి ఉద్దేశంతో ప్రభుత్వం ఈ పథకాన్ని తీసుకొచ్చినట్టు చెప్పారు. మాజీ కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్ మాట్లాడుతూ ఈ కేంద్రం వచ్చే డిసెంబర్ 19వ తేదీ వరకు ప్రతిరోజు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు పనిచేస్తుందని తెలిపారు. డివిజన్లోని అర్హులైన కుటుంబాల యజమానులందరూ వారి వారి ఆధార్ కార్డులు, రేషన్ కార్డులను తీసుకొని వచ్చి ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకంలో తమ వివరాలను నమోదు చేయించుకోవాలని గుండు చందన పూర్ణచందర్ కోరారు.ఈ కార్యక్రమంలో ఖిలావరంగల్ తహశీల్దార్ ఇక్బాల్, బీసీ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ పుష్ప, జి డబ్ల్యూ ఎం సి రెవెన్యూ ఆఫీసర్ శ్రీనివాస్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ చార్లెస్ లతోపాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు దామెరకొండ కరుణాకర్, పాలకుర్తి సుమన్ గౌడ్, బిల్ కలెక్టర్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

పోలియో రహిత సమాజానికి ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలి

ఐదేళ్లలోపు చిన్నారులందరికీ తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలి: వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య



హనుమకొండ జిల్లా ప్రతినిధి నవంబర్ 22 (జనం సాక్షి) :పోలియో మహమ్మారిని దేశం నుంచి నిర్మూలించినప్పటికీ, భవిష్యత్తులో ఆ వ్యాధి మళ్లీ ప్రబలకుండా అప్రమత్తంగా ఉండాలని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. ఐదేళ్లలోపు చిన్నారులందరికీ తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించి వారి ఆరోగ్యకరమైన భవిష్యత్తుకు భరోసా కల్పించాలని తల్లిదండ్రులకు పిలుపునిచ్చారు. హనుమకొండ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఆదివారం ప్రభుత్వ మెటర్నిటీ ఆసుపత్రిలో నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమానికి వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డితో కలిసి ఎంపీ డాక్టర్ కడియం కావ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్పాయ్ మూడేళ్ల కుమార్తెకు ఎంపీ స్వయంగా పోలియో చుక్కలు వేశారు. అనంతరం ఇతర చిన్నారులను ఆప్యాయంగా పలకరిస్తూ, వారిని ఎత్తుకొని పోలియో చుక్కలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.అనంతరం ఎంపీ మాట్లాడుతూ. పోలియో మైలిటిస్ వ్యాధి చిన్నారులను జీవితాంతం అంగవైకల్యానికి గురిచేసే ప్రమాదకరమైన వ్యాధి అని పేర్కొన్నారు. భారతదేశం 2014లోనే పోలియో రహిత దేశంగా ప్రకటించబడినప్పటికీ, ఎలాంటి నిర్లక్ష్యానికి తావివ్వకుండా ప్రభుత్వం పల్స్ పోలియో కార్యక్రమాన్ని కొనసాగిస్తోందన్నారు. గతంలో పోలియో చుక్కలు వేసినా, వేయకపోయినా ఐదేళ్లలోపు ప్రతి చిన్నారికి ఈ కార్యక్రమంలో ఉచితంగా పోలియో చుక్కలు వేయించాలని సూచించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ చిన్నారుల ఆరోగ్య భద్రతకు పోలియో చుక్కలు ఎంతో కీలకం అని అన్నారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్పాయి మాట్లాడుతూ పోలియో రహిత సమాజ నిర్మాణంలో భాగంగా ఐదేళ్లలోపు చిన్నారులందరికీ తప్పనిసరిగా పోలియో చుక్కలను వేయించాలని సూచించారు. ఈ సందర్భంగా రెడ్క్రాస్ సొసైటీ రాష్ట్ర పాలకవర్గ సభ్యులు ఈవీ శ్రీనివాసరావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అప్పయ్య, వివిధ శాఖల అధికారులు, వైద్యులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

తలసేమియా, సికిల్ సెల్ బాధిత చిన్నారులకు రాష్ట్ర ప్రభుత్వం చేయూత పెన్షన్

ఎమ్మెల్యే నాయిని, ఎంపీ కడియం కావ్య చేతుల మీదుగా మంజూరు పత్రాల పంపిణీ

జూనియర్, యూత్ రెడ్క్రాస్ ప్రత్యేక సభ్యత్వ నమోదు పోస్టర్ ఆవిష్కరణ



హనుమకొండ జిల్లా ప్రతినిధి నవంబర్ 22 (జనం సాక్షి) :ఇండియన్ రెడ్క్రాస్ సొసైటీ, హనుమకొండ జిల్లా శాఖ ఆధ్వర్యంలో తలసేమియా, సికిల్ సెల్ వ్యాధులతో బాధపడుతున్న చిన్నారులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన చేయూత పెన్షన్ పత్రాల పంపిణీ, జాతీయ పల్స్ పోలియో కార్యక్రమం ప్రారంభం, జూనియర్ మరియు యూత్ రెడ్క్రాస్ ప్రత్యేక సభ్యత్వ నమోదు కార్యక్రమ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమాలు ఆదివారం రెడ్క్రాస్ కార్యాలయ ప్రాంగణంలో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే, ఇండియన్ రెడ్క్రాస్ సొసైటీ ప్యాట్రన్ నాయిని రాజేందర్ రెడ్డి, వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డా. కడియం కావ్య పాల్గొన్నారు. తొలుత రెడ్క్రాస్ పాలకవర్గ సభ్యులు ముఖ్య అతిథులకు పుష్పగుచ్ఛాలు అందించి స్వాగతం పలికారు.ఈ సందర్భంగా తలసేమియా, సికిల్ సెల్ వ్యాధులతో బాధపడుతున్న చిన్నారులకు ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, ఎంపీ డా. కడియం కావ్య సంయుక్తంగా ప్రభుత్వం మంజూరు చేసిన చేయూత పెన్షన్ పత్రాలను అందజేశారు.అనంతరం జిల్లాలోని పాఠశాలలు, కళాశాలల్లో జూనియర్ మరియు యూత్ రెడ్క్రాస్ సభ్యత్వ నమోదును ప్రోత్సహించే ప్రత్యేక కార్యక్రమ పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ తలసేమియా చిన్నారులకు నెలవారీ పెన్షన్ మంజూరు చేయాలని హనుమకొండ జిల్లా రెడ్క్రాస్ ద్వారా గతంలో పలుమార్లు ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లామని, దీనిపై సానుకూలంగా స్పందించి రాష్ట్రవ్యాప్తంగా తలసేమియా బాధిత చిన్నారులకు నెలకు రూ.4,000 పెన్షన్ మంజూరు చేయడం అభినందనీయమన్నారు. వరంగల్ ఎంపీ డా. కడియం కావ్యమాట్లాడుతూ హనుమకొండ రెడ్క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రక్తకేంద్రం, తలసేమియా కేంద్రం, జనరిక్ మెడికల్ షాప్ ద్వారా ప్రజలకు అందిస్తున్న సేవలు అభినందనీయమన్నారు. రెడ్క్రాస్ పాలకవర్గంమాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా ఆదేశాల మేరకు రెడ్క్రాస్ సొసైటీ అధ్యక్షుడు చైర్మన్ ఎం. దాన కిషోర్ సూచనల మేరకు జిల్లాలో జూనియర్, యూత్ రెడ్క్రాస్ ప్రత్యేక సభ్యత్వ నమోదు కార్యక్రమ పోస్టర్ ను విడుదల చేశామని తెలిపారు.ఈ కార్యక్రమంలో హనుమకొండ రెడ్క్రాస్ చైర్మన్ డాక్టర్ పి. విజయచందర్ రెడ్డి, వైస్ చైర్మన్ పెద్ది వెంకట నారాయణ గౌడ్, తెలంగాణ రాష్ట్ర కార్యనిర్వాహక కమిటీ సభ్యులు ఇ.వి. శ్రీనివాస్ రావు, జిల్లా కోశాధికారి బొమ్మినేని పాపిరెడ్డి, జిల్లా పాలకవర్గ సభ్యులు పుల్లూరి వేణుగోపాల్, ప్రొఫెసర్ సుంకరి జ్యోతి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. ఎ. అప్పయ్య, ట్రాన్స్జెండర్ కమ్యూనిటీ అధ్యక్షురాలు ఓరుగంటి లైలా, రేష్మ, పూర్ణిమ రెడ్డి, తలసేమియా బాధిత చిన్నారులు, వారి తల్లిదండ్రులు, రెడ్క్రాస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కాగితాలపైనే పనులు.. కూలీలు లేకుండానే హాజరు

కలెక్టర్ హరిత తనిఖీలో బట్టబయలైన వీబీ జీరామ్ జీ అక్రమాలు

ఐదుగురు సిబ్బందిపై వేటు



కెరమెరి, నవంబర్ 22(జనంసాక్షి) : కేరమెరి మండలంలో ఉపాధి హామీ పథకం పేరుతో జరుగుతున్న అక్రమాలకు జిల్లా కలెక్టర్ కె.హరిత చెక్ పెట్టారు. క్షేత్రస్థాయిలో పనులు జరగకుండానే, రికార్డుల్లో మాత్రం వందల మంది కూలీలు పనిచేసినట్లు చూపించిన వ్యవహారం వెలుగులోకి రావడంతో, బాధ్యులైన ఐదుగురు సిబ్బందిని విధుల నుంచి తొలగించాలని ఆదేశించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు డీఆర్డీవో దత్తారాం శుక్రవారం ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారు.

ఫిర్యాదుతో మొదలైన వ్యవహారం

ఈ నెల 11 నుంచి 17 వరకు కేరమెరి గ్రామపంచాయతీ పరిధిలో చేపట్టిన పనుల్లో భారీ అవకతవకలు జరిగాయంటూ కలెక్టర్ కార్యాలయానికి ఫిర్యాదులు చేరాయి. దీనిని సీరియస్ గా తీసుకున్న కలెక్టర్, నాలుగు రోజుల క్రితం స్వయంగా పని ప్రదేశాలను సందర్శించారు. అక్కడ పరిస్థితి చూసి ఆమె నిర్ఘాంతపోయారు. పనులు జరిగిన దాఖలాలే లేవు. కానీ, రెండు వర్క్ ఐడీలకు సంబంధించి సుమారు 280 మంది కూలీలు పనికి హాజరైనట్లు ఎన్ఎంఎంఎస్ లో నమోదు చేశారు. దీంతో వెంటనే ఎంపీడీవో కార్యాలయానికి చేరుకుని, రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. అక్రమాలు నిర్ధారణ కావడంతో చర్యలకు ఆదేశించారు.

వేటు పడింది వీరిపైనే..

విధుల్లో నిర్లక్ష్యం, అక్రమాలకు బాధ్యులని తేలడంతో..ఈజీఎస్ ఏపీవో, ఈసీ, టిఏ, ఇద్దరు కంప్యూటర్ ఆపరేటర్లను విధుల నుంచి తొలగించారు. ఈ చర్యతో మిగతా సిబ్బందిలో గుబులు మొదలైంది. కేరమెరిలో టీఏగా పనిచేసేందుకు ఇతర సిబ్బంది కూడా ముందుకు రావడం లేదని సమాచారం.

31 గ్రామాల్లో కేరమెరికే ఎక్కువ పనులా?

మండలంలో మొత్తం 31 గ్రామపంచాయతీలు ఉండగా, ఒక్క కేరమెరిలోనే అత్యధిక పనులు, పేమెంట్లు చూపిస్తుండటం పలు అనుమానాలకు తావిస్తోంది. ఇక్కడ ఏకంగా 31 మంది మేట్లు పనిచేస్తున్నట్లు తెలుస్తోంది. మొదటి నుంచి ఈ పనుల్లో మధ్యవర్తుల ప్రమేయం అధికంగా ఉందనే ఆరోపణలు ఉన్నాయి. హాజరు నమోదు నుంచి పేమెంట్ వరకు వారి జోక్యమే నడుస్తోందని స్థానికులు చెబుతున్నారు. మధ్యవర్తుల్లోనే విభేదాలు రావడంతో, ఒక వర్గం పైస్థాయి నాయకులకు, కలెక్టర్కు ఫిర్యాదు చేయడంతోనే ఈ అక్రమాలు బయటపడ్డాయని గ్రామంలో జోరుగా చర్చ జరుగుతోంది.

కఠిన చర్యలు తప్పవు : డిఆర్డిఓ దత్తరామ్



ఈ సందర్భంగా డీఆర్డీవో దత్తారాం మాట్లాడుతూ.. "పేదలు పనుల కోసం వలస పోకుండా ఉండేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన వీబీ జీరామ్ జీ పథకాన్ని పక్కదోవ పట్టించే ప్రయత్నం చేస్తే కఠినంగా వ్యవహరిస్తాం. కూలీలతో న్యాయంగా వ్యవహరించాలి. నిబంధనల ప్రకారం పనులు కల్పించాలి" అని హెచ్చరించారు.



నెన్నెలలో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ప్రారంభం

నెన్నెల, నవంబర్ 22 (జనంసాక్షి): నెన్నెల గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఆదివారం ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని గ్రామ సర్పంచ్ ఎం.డి. ఇబ్రహీం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో పలువురు అర్హులైన లబ్ధిదారులకు బీమా పత్రాలను అందజేశారు. అనంతరం సర్పంచ్ ఎం.డి. ఇబ్రహీం మాట్లాడుతూ ఆపద సమయంలో ప్రతి కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించడమే ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. కుటుంబానికి పెద్దదిక్కుగా ఉన్న వ్యక్తిని కోల్పోయినప్పుడు ఆ కుటుంబం ఆర్థికంగా ఇబ్బందులు పడకుండా, వారికి అండగా నిలవాలనే గొప్ప సంకల్పంతో ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రవేశపెట్టిందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గ్రామ ప్రజల సంక్షేమమే లక్ష్యంగా తాను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ ప్రజలకు సేవలందిస్తానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి సురేష్, వార్డు సభ్యులు రాధిక లక్ష్మణ్, నరేష్ (రాజు), భీమేష్, ఆపరేటర్ నాగేష్, గ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకంపై కాంగ్రెస్ నాయకుల గడపగడప ప్రచారం



తాండూర్, నవంబర్ 22(జనం సాక్షి) : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకంపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు కాంగ్రెస్ పార్టీ నాయకులు విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా ఆదివారం తాండూర్ మండలంలోని వాల్మీకి నగర్‌లో గడపగడపకు తిరుగుతూ పథకం వివరాలతో కూడిన కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, పేద మరియు మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించేందుకే ప్రభుత్వం ఈ బీమా పథకాన్ని అమలు చేస్తోందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో తాండూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డా. పెదబోయిన శంకర్, ఎస్సీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి మాస వెంకటస్వామి, 10వ వార్డు మెంబర్ ముస్కె లింగమూర్తి, కాంగ్రెస్ నాయకులు మందుల జనార్ధన్, ముష్కే సత్యనారాయణ, గట్టుమల్లు తదితరులు పాల్గొన్నారు.

గద్దర్, గూడ అంజన్న విగ్రహాల ఏర్పాటుకు ఎమ్మెల్యే హామీ



తాండూర్, నవంబర్ 22(జనం సాక్షి) : ప్రజా యుద్ధనౌక గద్దర్, ప్రజా కవి, రచయిత, గాయకులు గూడ అంజన్న విగ్రహాల స్థాపన కోసం స్థలం కేటాయించాలని కోరుతూ 'తెలంగాణ సాంస్కృతిక సమాఖ్య' ఆధ్వర్యంలో ఆదివారం మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కళాకారుల విజ్ఞప్తిపై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు. తెలంగాణ సమాజానికి, ఉద్యమానికి ఎనలేని సేవలు అందించిన గద్దర్, గూడ అంజన్న విగ్రహాలను రాబోయే రెండు నెలల్లో తప్పకుండా ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ సాంస్కృతిక సమాఖ్య ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షులు కోప్పర్తి సురేందర్, ఉపాధ్యక్షులు కొయ్యల లింగన్న, ప్రధాన కార్యదర్శి గోడిసెల కృష్ణ, సంయుక్త కార్యదర్శులు నూనె మానస, కొట్టె అనూష, కోశాధికారి కొప్పర్తి రవీందర్, ప్రచార కార్యదర్శులు మర్రి కొండ కృష్ణ, బెక్కం నరేష్, మిట్టపల్లి వెంకటేష్, చొప్పదండి కిషన్ తదితర కళాకారులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ కుటుంబ జీవిత భీమా పథకానికి దరఖాస్తుల స్వీకరణ ప్రారంభం



కెరమెరి, నవంబర్ 22(జనంసాక్షి) : కేరమెరి మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో ఇందిరమ్మ కుటుంబ జీవిత పథకం దరఖాస్తుల స్వీకరణ, రిజిస్ట్రేషన్ ప్రక్రియ నేటి నుంచి ప్రారంభమైంది. ఈ మేరకు ఎంపీడీవో సాయిరాం ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతిరోజూ ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు సంబంధిత గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో దరఖాస్తులు స్వీకరిస్తారని తెలిపారు. ఈ పథకానికి అర్హులైన లబ్ధిదారులు అందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో సాయిరాం కోరారు. గడువు ముగిసేలోపు తమ పేర్లను నమోదు చేసుకోవాలని ఆయన సూచించారు.

నేటి ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

వెంకటాపూర్ ఎంపీడీవో రాజు



వెంకటాపూర్, నవంబర్ 22 (జనం సాక్షి) : వెంకటాపూర్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఈ నెల 23వ తేదీ సోమవారం (నేడు) నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో రాజు కోరారు. ఈ మేరకు ఆయన ఆదివారం మీడియా కి ఒక ప్రకటన విడుదల చేశారు.ప్రజావాణి కార్యక్రమంలో మండల స్థాయి అధికారులందరూ హాజరై ప్రజల నుంచి దరఖాస్తులు స్వీకరించనున్నారని తెలిపారు. ప్రజలు తమతమ సమస్యలను వినతి రూపంలో నేరుగా ప్రజావాణి లో అధికారులకు ఇవ్వొచ్చని ఆయన తెలిపారు.సమస్యల పరిష్కారం కోసం ఈ ప్రజావాణి కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతుందని,ఈ అవకాశాన్ని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.ఈ ప్రజావాణి కార్యక్రమం ప్రతి సోమవారం మండల స్థాయిలో వెంకటాపూర్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు నిర్వహించబడుతుందని ఎంపీడీవో రాజు తెలిపారు.

రేచినిలో ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ వేడుక



తాండూర్, నవంబర్ 22(జనం సాక్షి) : కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే పేద ప్రజల సొంతింటి కల సాకారమవుతోందని స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు పేర్కొన్నారు. తాండూర్ మండలం రేచిని గ్రామంలో శ్రీరాముల మమత – బ్రహ్మయ్య దంపతులు నిర్మించుకున్న నూతన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమం ఆదివారం ఘనంగా జరిగింది. ఈ వేడుకకు స్థానిక కాంగ్రెస్ నాయకులు హాజరై దంపతులకు నూతన వస్త్రాలు బహుకరించి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం లబ్ధిదారులు మమత – బ్రహ్మయ్య దంపతులు మాట్లాడుతూ.. తమకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు కావడానికి కృషి చేసిన బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్‌కు, రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు సంతోష్, కాంగ్రెస్ నాయకులు వెంకగౌడ్, షేక్ హైమద్, భాస్కర్ గౌడ్ , రమేష్, సోమయ్య, మధు పాల్గొన్నారు

ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం కేటాయింపు

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా సంబరాలు

రైతుల సంక్షేమానికి పెద్దపీట వేసిన మంత్రి శ్రీధర్ బాబుకు మండల కాంగ్రెస్ నాయకులు కృతజ్ఞతలు



మహా ముత్తారం నవంబర్ 22 (జనం సాక్షి) రైతుల కోసం రైతు సంక్షేమం కోసం మహా ముత్తారం మండలానికి రెండవ ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం కాంగ్రెస్ ప్రభుత్వం కేటాయించింది. ఆదివారం మండలంలోని బోర్లగూడెం గ్రామానికి నూతనంగా ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం సంఘం ప్రభుత్వం కేటాయించడం పట్ల మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తూ సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ఐటీ, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి, మంథని నియోజకవర్గ ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ బాబు గారికి కృతజ్ఞతలు తెలియజేస్తూ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జాడి రాజయ్య ఆధ్వర్యంలో గ్రామంలో ఘనంగా సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని బాణాసంచా కాల్చి, ఆనందోత్సాహాల మధ్య సంబరాలు జరుపుకున్నారు. అనంతరం మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు గారి చిత్రపటానికి పాలాభిషేకం చేసి తమ అభిమానాన్ని, కృతజ్ఞతను చాటుకున్నారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జాడి రాజయ్య మాట్లాడుతూ బోర్లగూడెం గ్రామంలో నూతనంగా కేటాయించడం ఈ ప్రాంత రైతులకు ఎంతో ఉపయోగకరమైన నిర్ణయమని అన్నారు. ఇప్పటివరకు రైతులు వ్యవసాయ సహకార సేవల కోసం ఇతర ప్రాంతాలపై ఆధారపడాల్సిన పరిస్థితి ఉండేదని, నూతన పిఏసిఎస్ ఏర్పాటుతో బోర్లగూడెం గ్రామంతో పాటు పరిసర గ్రామాల రైతులకు కూడా అనేక విధాలుగా ప్రయోజనం కలుగుతుందని తెలిపారు. ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ద్వారా



రైతులకు పంట రుణాలు, ఎరువులు, విత్తనాలు, వ్యవసాయానికి అవసరమైన ఇతర సేవలు స్థానికంగా అందుబాటులోకి రావడానికి చుట్టుపక్కల గ్రామాల రైతులకు అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి, రైతుల సంక్షేమానికి మంత్రి శ్రీధర్ బాబు ప్రత్యేక శ్రద్ధ చూపు ఆయన సొంత ఆలోచనతో మహా ముత్తారం మండలానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. కొనియాడారు. మహా ముత్తారం మండల అభివృద్ధితో పాటు ప్రతి గ్రామానికి అవసరమైన మౌలిక సదుపాయాలు, రైతులకు ఉపయోగపడే ప్రభుత్వ సేవలు అందించేందుకు మంత్రి నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. బోర్లగూడెం గ్రామంలో పిఏసిఎస్ కేటాయించేలా కృషి చేసిన మంత్రి శ్రీధర్ బాబు గారికి మండల కాంగ్రెస్ పార్టీ తరఫున, గ్రామ రైతుల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. రైతుల అభ్యున్నతే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి దోహదపడతాయని, భవిష్యత్తులో కూడా రైతులకు మరిన్ని సంక్షేమ పథకాలు, సౌకర్యాలు అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, సర్పంచులు మహిళా నాయకులు యువజన కాంగ్రెస్ నాయకులు, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

సహజ ప్రసవం - తల్లీబిడ్డల ఆరోగ్యానికి రక్ష

నడకను జెండా ఓపి ప్రారంభించిన జిల్లా కలెక్టర్ పోలీస్ కమిషనర్



హనుమకొండ జిల్లా ప్రతినిధి నవంబర్ 22 (జనం సాక్షి) :సొసైటీ ఆఫ్ మిడ్‌వైవ్స్, ఇండియా ప్రభుత్వ నర్సింగ్ కళాశాల, హన్మకొండ సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం హన్మకొండలో సహజ ప్రసవం కోసం దేశవ్యాప్త నడక నిర్వహించారు ఈ నడకను జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్, ఎన్. శ్వేత , పోలీస్ కమిషనర్, జెండా ఊపి ప్రారంభించారు. 700 మంది నర్సింగ్ విద్యార్థులు ఎంతో ఉత్సాహంతో పాల్గొని.సహజ ప్రసవం, సురక్షిత మాతృత్వం, మిడ్‌వైవ్స్ పాత్ర గురించి నినాదాలు చేస్తూ, ప్లకార్డులతో నడక సాగించారు. ఈ సందర్భంగా సీపీ, కలెక్టర్ మాట్లాడుతూ. ఈ కార్యక్రమాన్ని అభినందించారు. సహజ సాధారణ ప్రసవాన్ని ప్రోత్సహించడం, అనవసర సిజేరియన్ ఆపరేషన్లను తగ్గించడం, ప్రతి తల్లికి మిడ్‌వైఫరీ నేతృత్వంలోని సంరక్షణను బలోపేతం చేయడం ఎంతో ముఖ్యమని తెలిపారు. ఇలాంటి అవగాహన కార్యక్రమాలు గర్భిణీ స్త్రీలు వారి కుటుంబాలలో సురక్షితమైన, గౌరవప్రదమైన సహజ ప్రసవం పట్ల విశ్వాసాన్ని పెంపొందిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలోవాక్ కో-ఆర్డినేటర్ బి. డి ఎం హెచ్ ఓ. డా. ఎ. అప్పయ్య, బి. సువత్సల, ప్రిన్సిపాల్, ప్రభుత్వ నర్సింగ్ కళాశాల, అధ్యాపకులు,ప్రభుత్వ నర్సింగ్ కళాశాల, హన్మకొండ నర్సింగ్ కళాశాల, బాలాజీ నర్సింగ్ కళాశాల, ప్రశాంతి నర్సింగ్ కళాశాల, జయ నర్సింగ్ కళాశాల, ప్రభుత్వ స్కూల్ ఆఫ్ నర్సింగ్,వాగ్దేవి డిగ్రీ కళాశాల, కాకతీయ డిగ్రీ కళాశాల,ప్రభుత్వ నర్సింగ్ కళాశాల, హన్మకొండ ప్రిన్సిపాల్, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు

శాంతి భద్రతల పరిరక్షణే కాదు ప్రజల ఆరోగ్యం కూడా మా బాధ్యత

గుత్తి కోయల నివాస ప్రాంతాల్లో పర్యటించిన పసర, సిఐ దయాకర్ , ఎస్ఐ ఎస్.కె తాజుద్దీన్

ఈనెల 28 వ, తేదీ పసర పోలీస్ శాఖ వారి ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరం



ములుగు జిల్లా, నవంబర్ 22 (జనం సాక్షి)ఎస్పి సుధీర్ రామ్నాథ్, కే కన్ ఆదేశాల మేరకు, ములుగు డి.ఎస్.పి రవీందర్. సూచన మేరకు, ఈరోజు తెల్లవారుజామున, పసర దయాకర్, తాజుద్దీన్ ఆధ్వర్యంలో, స్టేషన్ సిబ్బందితో కలిసి గోవిందరావుపేట మండలం లోని ప్రాజెక్ట్ నగర్ పరిసర ప్రాంతాల్లోని గుత్తి కోయల నివాస ప్రాంతాలను సందర్శించి, త్వరలో పసర పోలీస్ ఏర్పాటు చేసే మెగా వైద్య ఆరోగ్య శిబిరం గురించి, గుత్తి కోయ కుటుంబాలకు వివరించి అవగాహన కల్పించారు, ఈ సందర్భంగా, , దయాకర్, తాజుద్దీన్ , గుత్తి కోయిల కుటుంబాలతో మాట్లాడుతూ, పోలీసులంటే శాంతి భద్రతలను పరిరక్షించడం, నేరాలను అరికట్టడమే కాదు, ప్రజల కష్టసుఖాల్లో భాగస్వాములు అవుతూ, మీ ఆరోగ్య సంరక్షణ సైతం అండగా నిలవడమే నిజమైన ప్రజాసేవ అని , తెలిపారు, మారుమూల అటవీ ప్రాంతాల్లో నివసిస్తున్న మీ కుటుంబాల ఆరోగ్య సమస్యలను గుర్తించి, మీకు మెరుగైన వైద్య సేవలను అందించాలనే లక్ష్యంతోపసర పోలీస్ శాఖ వారి ఆధ్వర్యంలో ఈనెల 28వ తేదీన మెగా ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామని, ఈ వైద్య శిబిరానికి, హైదరాబాద్ వరంగల్ ప్రాంతాల నుంచి, వైద్య బృందాలు వస్తున్నాయని, ఈ అవకాశాన్ని, మండలంలోని , మారుమూల, అటవీ ప్రాంతంలో నివసిస్తున్న, గుత్తి కోయ, కుటుంబాల వారు, మండల ప్రజలు, సద్వినియోగం చేసుకోవాలని, తెలిపారు, ప్రజల భద్రతతో పాటు, ప్రజల ఆరోగ్య పరిస్థితులపై, ప్రత్యేక శ్రద్ధ చూపుతున్న, పసర పోలీస్ వారికి, మండల ప్రజలు అభినందనలు తెలుపుతున్నారు.

రాయపర్తి పీహెచ్సీ పరిధిలో పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతం

98% లక్ష్యం సాధింపు.. సిబ్బందిని అభినందించిన డిఎంహెచ్వో



నడి కూడా నవంబర్ 22 (జనం సాక్షి) :నడికుడ మండలం రాయపర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో నేడు నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమం విజయ వంతంగా కొనసాగింది. తెలంగాణ రాష్ట్రంలోని 5 జిల్లాల్లో ఎస్ ఎన్ ఐ డి కార్యక్రమం నిర్వహించగా, అందులో భాగంగా హనుమకొండ జిల్లా రాయపర్తి పి హెచ్ సి పరిధిలోని వివిధ పోలియో చుక్కల కేంద్రాలను జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అప్పయ్య పరిశీలించారు .ఈ సందర్భంగా డాక్టర్ అప్పయ్య మాట్లాడుతూ, 0--5 సంవత్సరాల వయస్సు గల ప్రతి చిన్నారికి పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయించి పోలియో రహిత సమాజ నిర్మాణానికి తల్లిదండ్రులు సహకరించాలని కోరారు.రాయపర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ కొక్కొండ దివ్య మాట్లాడుతూ, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలో 24 పోలియో బూత్‌లను ఏర్పాటు చేసి కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. గ్రామాల్లో అందుబాటులో లేని చిన్నారులకు పోలియో చుక్కలు వేయించేందుకు ప్రత్యేక మొబైల్ టీమ్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. నేడు పోలియో చుక్కలు వేయించుకోని చిన్నారులకు రేపు, ఎల్లుండి సిబ్బంది ఇంటింటికి వెళ్లి పోలియో చుక్కలు వేయనున్నారని, తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని తప్పనిసరిగా వినియోగించుకోవాలని కోరారు.కార్యక్రమం తొలిరోజున 0--5 సంవత్సరాల చిన్నారులకు పోలియో చుక్కలు వేయడం ద్వారా 98% లక్ష్యాన్ని సాధించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమాన్ని వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది, ఆశ కార్యకర్తలు, ఐసిడిఎస్ సిబ్బంది, అంగన్‌వాడీ టీచర్లు, విద్యాశాఖ ఉపాధ్యాయులు పంచాయతీరాజ్ శాఖ సిబ్బంది సమన్వయంతో విజయవంతంగా నిర్వహించినట్లు తెలిపారు.

మిత్రుడి కుటుంబానికి ఆర్థిక సాయం



శాయంపేట ,నవంబర్ 22 (జనం సాక్షి) శాయంపేట మండలం పెద్దకోడపాక గ్రామానికి చెందిన ఎస్ఎస్సీ 1995-96 బ్యాచ్ స్నేహితులు తమ మిత్రుడు బుస్స శ్రీనివాస్ తండ్రి మరణంతో కుటుంబం దుఃఖంలో ఉన్న సమయంలో అండగా నిలిచారు. మిత్రుడు శ్రీనివాస్‌ను పరామర్శించి, మేమున్నామంటూ మనోధైర్యాన్ని కల్పించారు. ఈ సందర్భంగా రూ.20 వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. స్నేహితుడి కష్టంలో పాలుపంచుకుంటూ ఆర్థికంగా అండగా నిలవడం ద్వారా స్నేహబంధానికి నిజమైన అర్థాన్ని చాటిచెప్పారు. ఈ కార్యక్రమంలో కోగిల బిక్షపతి, అన్న మహేందర్, డాక్టర్ శంకర్, మంద రమేష్, వెంకటేశ్వర్లు, అయిలీ సురేందర్, పైండ్ల తిరుపతి, సంజీవరావు, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

నూతన సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన సర్పంచ్



నడి కూడ నవంబర్ 22 (జనం సాక్షి) : నడి కూడ గ్రామంలో పరకాల శాసనసభ్యులు ఎస్సీ ప్రకాశ్ రెడ్డి మంజూరు చేసిన ఎస్సీ సబ్ ప్లాన్ నూతన సిసి రోడ్డు పనులను ఆదివారం నడికుడ గ్రామ సర్పంచ్ కుడ్ల మలహోలు రావు గ్రామ పాలకవర్గంతో కలిసి ప్రారంభించారు ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ప్రత్యేక చొరవతో నడి కూడ లో అన్ని ప్రభుత్వ కార్యాలయాలు ఏర్పాటుకు కృషి చేయడం సంతోషకరంగా ఉందని వారికి నడికుడ గ్రామం తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామని సర్పంచ్ అన్నారు ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు గ్రామ పాలకవర్గం తదితరులు పాల్గొన్నారు.

భక్తులతో కిక్కిరిసిన హేమాచలం

భక్తుల రద్దీతో కోలాహలంగా మారిన ఆలయ ప్రాంగణం





మంగపేట, నవంబర్ 22 (జనంసాక్షి) మండలంలోని మల్లూరు శ్రీ హేమాచల కొండలపై స్వయంభుగా వెలసిన ఆదిలక్ష్మి, చెంచులక్ష్మి సమేత లక్ష్మీనరసింహస్వామి సన్నిధికి ఆదివారం కావడంతో భక్తులు హేమాచల క్షేత్రానికి అధిక సంఖ్యలో తరలిరావడంతో ఆలయ ప్రాంగణం అంతా భక్తులతో కోలాహలంగా మారి హేమాచల క్షేత్రమంతా భక్తులతో కిక్కిరిసిపోయింది. స్వామివారిని దర్శించుకోవడం కొరకు భక్తులు సుదూర ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామివారికి మొక్కులు చెల్లించుకున్నారు. భక్తులు ముందుగా చింతామణి జలధారల వద్ద పుణ్య స్నానాలు ఆచరించి జలాంజనేయస్వామిని, పంచముఖాంజనేయ స్వామిని, రమ సత్యనారాయణ స్వామిని దర్శించుకున్నారు. అనంతరం కొండపై స్వయంభుగా వెలసి విరాజిల్లుతున్న శ్రీ లక్ష్మీనరసింహస్వామిని పక్కనే కొలువుదీరిన ఆదిలక్ష్మి, చెంచులక్ష్మి అమ్మవార్లను దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. స్వామివారి మూలవిరాటకు అర్చకులు ముక్కామల రాజశేఖరశర్మ, కారంపూడి పవన్ కుమారాచార్యులు, ఏడునూతన ఈశ్వరచంద్ రామానుజన్ శర్మ, ముక్కామల వెంకటనారాయణ శర్మ, అనిపెద్ది రాజీవ్ నాగశర్మ లు తిలా తైలాభిషేకాలు చేసి నూతన పట్టు వస్త్రాలు, గజమాలతో సుందరంగా అలంకరించి భక్తులకు దైవ దర్శనం గావించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తగిన ఏర్పాట్లను ఈవో వీరాస్వామి పర్యవేక్షించారు. కార్యక్రమంలో ఆలయ సిబ్బంది సీతారాములు, శేషు, అజయ్, నాగార్జున్, మహేష్, పుల్లయ్య లు పాల్గొన్నారు.

మాల మహానాడు మండల అధ్యక్షునిగా జంగిడి శ్రీనివాస్

ప్రధాన కార్యదర్శిగా బుల్లెడ్ల వెంకటయ్య నియమితులు



మహా ముత్తారం నవంబర్ 22 (జనం సాక్షి) మాల మహానాడు మండల అధ్యక్షునిగా ఏకగ్రీవంగా ఎన్నిక జరిపారు.గత ఆదివారం జాతీయ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ ఆదేశాల మేరకు జయశంకర్ భూపాలపల్లి జిల్లా మంథని నియోజక వర్గం ఇన్చార్జి కందుగుల రాజన్న ఆధ్వర్యంలో మహా ముత్తారం మండలంలోని స్తంభం పల్లి (పిపి) గ్రామానికి చెందిన జంగిడి శ్రీనివాస్ ను, ప్రధాన కార్యదర్శిగా కొర్లకుంట గ్రామానికి చెందిన బుల్లెడ్ల వెంకటయ్యను శనివారం నియమించినట్లు తెలిపారు. నూతనంగా నియమితులైన అధ్యక్షులు జంగిడి శ్రీనివాస్ రాష్ట్ర అధ్యక్షులు జిల్లా అధ్యక్షులు నాపై నమ్మకం ఉంచి నన్ను నియమించినందుకు మాల మానాడు రాష్ట్ర కమిటీకి జిల్లా కమిటీకి మాల కులస్తులందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.

చెన్నారావుపేట ఇన్చార్జి ఎంపీడీవోగా శ్రీనివాసరావు



చెన్నారావుపేట, నవంబర్ 22 (జనం సాక్షి): చెన్నారావుపేట ఇన్చార్జి ఎంపీడీవోగా శ్రీనివాసరావు బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ ఎంపీడీవోగా పనిచేసిన వెంకట శివానంద్ డిప్యూటేషన్ పై హైదరాబాద్ సెక్రటరియేట్‌లో ఐటీ విభాగంలో సెక్షన్ ఆఫీసర్‌గా బదిలీపై వెళ్లారు. ఆయన స్థానంలో నర్సంపేట ఎంపీడీవోగా పని చేస్తున్న శ్రీనివాసరావును ఇన్చార్జి ఎంపీడీవోగా నియమిస్తూ జిల్లా కలెక్టర్ సత్య శారద ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు ఆదివారం ఆయన ఇన్చార్జి ఎంపిడిఓగా బాధ్యతలు తీసుకున్నట్లు తెలిపారు.

ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ప్రారంభం



పర్వతగిరి నవంబర్ 23 (జనం సాక్షి) జమాల్ పురం, నవంబర్ 22: జమాల్ పురం గ్రామంలో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా" పథకాన్ని గ్రామ సర్పంచ్ జున్ను కనుకయ్య యాదవ్ ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరు ఈ పథకానికి అర్హులని పేర్కొన్నారు. పేద కుటుంబాలకు ఇది గొప్ప వరమని, రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి 5 లక్షల రూపాయల జీవిత బీమా భరోసా కల్పించడం నిజంగా విప్లవాత్మక నిర్ణయమని అన్నారు.గ్రామంలో తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి కుటుంబం తప్పకుండా "ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా"కు దరఖాస్తు చేసుకోవాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ పాలకవర్గ సభ్యులు, పంచాయతీ కార్యదర్శి, సిబ్బంది, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలు పారదర్శకంగా అమలు కావాలి

పార్టీలకు అతీతంగా కాకుండా అర్హులైన పేదలకు న్యాయం జరగాలి

పెత్తనాలు, పైరవీలతో పథకాలు పక్కదారి పట్టకూడదు



ఎల్కతుర్తి నవంబర్ 22 జనం సాక్షి ప్రభుత్వాలు ప్రజల సంక్షేమం కోసం ఎన్నో పథకాలను ప్రవేశపెడుతున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో వాటి అమలు తీరుపై అనేక విమర్శలు వ్యక్తమవుతున్నాయి. సంక్షేమ పథకాలు పార్టీలకు అతీతంగా, రాజకీయాలకు తావులేకుండా కేవలం అర్హత ప్రాతిపదికన నిరుపేదలకు అందాల్సిన అవసరం ఎంతైనా ఉంది. కానీ గ్రామీణ ప్రాంతాలతో పాటు పట్టణ ప్రాంతాల్లోనూ కొందరు నాయకుల పెత్తనాలు, రాజకీయ పలుకుబడి, పైరవీల కారణంగా నిజమైన అర్హులకు పథకాలు అందడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయడంలో గ్రామస్థాయి నాయకత్వం, ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారుల బాధ్యత కీలకం. అర్హులైన లబ్ధిదారులను గుర్తించి, వారికి న్యాయం చేయాల్సిన బాధ్యతను విస్మరించకూడదు. ముఖ్యంగా సొంత ఇల్లు లేని నిరుపేద కుటుంబాలు, ఆర్థికంగా వెనుకబడిన దార్యులు, వృద్ధులు, దివ్యాంగులు, వ్యవసాయంపై ఆధారపడిన రైతులను గుర్తించి ప్రాధాన్యత ఇవ్వాలి.

కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రధాన సంక్షేమ పథకాలు

1. మహాలక్ష్మి పథకం: మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడం.
2. ఉచిత విద్యుత్ పథకం: అర్హులైన గృహ వినియోగదారులకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందించడం.
3. రైతు భరోసా: రైతులకు పెట్టుబడి సహాయం అందించడం.
4. ఇందిరమ్మ ఇళ్లు: సొంత ఇల్లు లేని నిరుపేదలకు ఇళ్ల నిర్మాణం కోసం ఆర్థిక సహాయం అందించడం.
5. చేయూత పింఛన్లు: వృద్ధులు, దివ్యాంగులు తదితర అర్హులకు ఆర్థిక భరోసా కల్పించడం.
6. యువ వికాసం: విద్యార్థుల ఉన్నత విద్యకు ఆర్థిక

ఇంద్రమ్మ ఇండ్లు లబ్ధి దారులకు అందు చున్నాదా!

ఇంద్రమ్మ ఇండ్లు సంక్షేమ పథకాలలో భాగంగా ఇల్లు లేని నిరుపేదలకు మాత్రమే అని భావించి పార్టీలకు సంబంధించినవి కావని ఏ ప్రభుత్వం ఉన్న అర్హులను గుర్తించి న్యాయం చేయాలని గుర్తుంచుకోవాలి. కానీ కిందిస్థాయి నాయకులు పై ఉన్న పథకాలన్నీ అర్హులైన ప్రతి కుటుంబానికి చేర్పించే విధంగా పారదర్శకంగా జరిగే విధానంగా ఏర్పాటు చేసి నట్లయితే గ్రామీణ పట్టణ ప్రాంతాలలోని ప్రజలకు అభివృద్ధి దశలోకి వెళ్తుందని కానీ ఇండ్ల కార్యక్రమాన్ని డబ్బుల రూపంలో ఆశ చూపించి పార్టీ నాయకులు తీసుకుంటున్నారని వాదన ఉంది కొన్ని గ్రామాల్లో చేయూత పింఛన్లు ఉచిత విద్యుత్ ఇండ్ల కేటాయింపు విషయాలలో 50 వేల నుండి లక్ష రూపాయల వరకు సర్దు బాటు ఒప్పంద పత్రాలను కూడా సర్దుకొని రాసుకుంటున్నట్లు కాంగ్రెస్ పార్టీ నాయకుడు లబ్ధిదారులు చేస్తున్నట్లు ప్రజల నుండి ఆరోపణ వినిపిస్తున్నాయి.

అన్నారంలో కాంగ్రెస్ గ్రామ కమిటీ ఏకగ్రీవం.. ధర్మారంలో డ్రా ద్వారా అధ్యక్షుడి ఎన్నిక

అన్నారం గ్రామ పార్టీ అధ్యక్షుడిగా షేక్ గౌస్ పాషా.. ధర్మారంలో గుగులోత్ పర్వా నాయక్‌కు బాధ్యతలు

నూతన గ్రామ, యువజన కాంగ్రెస్ కమిటీల ఎన్నిక



కేసముద్రం,నవంబర్ 22 (జనం సాక్షి): కాంగ్రెస్ పార్టీని గ్రామస్థాయిలో మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా కేసముద్రం మండలంలోని అన్నారం,ధర్మారం గ్రామాల్లో నూతన కాంగ్రెస్ పార్టీ కమిటీలను ఏర్పాటు చేశారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిలువేరు సమ్మయ్య గౌడ్ సమక్షంలో నిర్వహించిన ఈ ఎన్నికల ప్రక్రియలో అన్నారం గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోగా, ధర్మారం గ్రామ అధ్యక్షుడిని డ్రా ద్వారా ఎంపిక చేశారు. పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్,రాజ్యసభ సభ్యుడు వేం నరేందర్ రెడ్డి,ఎంపీ పోరిక బలరాం నాయక్,ఎమ్మెల్యే డాక్టర్ మురళీ నాయక్,డీసీసీ అధ్యక్షురాలు ఉమా మురళీ నాయక్ ఆదేశాల మేరకు మండలంలోని అన్ని గ్రామాల్లో నూతన కమిటీల ఏర్పాటు చేపడుతున్నట్లు మండల అధ్యక్షుడు సమ్మయ్య గౌడ్ తెలిపారు.ఈ కార్యక్రమానికి మాజీ జడ్పీటీసీ కదిర సురేందర్,కదిర స్రవంతి ప్రకాష్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.అన్నారం గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు,స్థానిక సర్పంచ్ పృథ్వీరాజ్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో గ్రామ పార్టీ అధ్యక్షుడిగా షేక్ గౌస్ పాషా,ప్రధాన కార్యదర్శిగా అంబటి యాదగిరి, ఉపాధ్యక్షులుగా యాకన్న గౌరబోయిన శ్రీనివాస్, కోశాధికారిగా దాసరి రామకృష్ణలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా గౌరబోయిన ఈశ్వర్,ప్రధాన కార్యదర్శిగా పాటి యశ్వంత్,ఉపాధ్యక్షుడిగా వల్లెపు కళ్యాణ్, కోశాధికారిగా పిల్లలమర్రి ముఖేష్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ధర్మారం గ్రామ కాంగ్రెస్ అధ్యక్ష పదవికి గుగులోత్ పర్వా నాయక్,బోడ రమేష్ పోటీ పడగా,ఇద్దరి పేర్లను డ్రా తీయడంతో గుగులోత్ పర్వా నాయక్ విజయం సాధించారు.అనంతరం గ్రామ పార్టీ అధ్యక్షుడిగా గుగులోత్ పర్వా నాయక్,ఉపాధ్యక్షుడిగా బోడ రమేష్,ప్రధాన కార్యదర్శిగా కూన్సోత్ సుమన్, కోశాధికారిగా నూనావత్ శోభన్‌లను ఎన్నుకున్నారు.యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా భూక్యా తరుణ్,ప్రధాన కార్యదర్శిగా కూన్సోత్ వెంకన్న, కోశాధికారిగా గుగులోత్ వెంకన్నలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సమ్మయ్య గౌడ్,మాజీ జడ్పీటీసీ కదిర సురేందర్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేని పదేళ్ల కాలంలోనూ,గత మూడేళ్లుగా పార్టీ అధికారంలో ఉన్న సమయంలోనూ ఎన్నో కష్టనష్టాలను ఎదుర్కొంటూ పార్టీకి అండగా నిలిచిన నాయకులు, కార్యకర్తల సేవలు అభినందనీయమన్నారు.ఎమ్మెల్యే మురళీ నాయక్,ఎంపీ బలరాం నాయక్ విజయాల్లో కీలక పాత్ర పోషించిన మాజీ గ్రామ పార్టీ అధ్యక్షుడు నరేటి కొమురయ్యతో పాటు పాత గ్రామ కమిటీ సభ్యులను,పార్టీ కుటుంబ సభ్యులను పేరుపేరునా అభినందించి శాలువాలతో సన్మానించారు. కొత్త తరానికి అవకాశం కల్పించాలనే ఉద్దేశంతో సీనియర్ నాయకుల సహకారంతో నూతన కమిటీలను ఏకగ్రీవంగా ఏర్పాటు చేసుకోవడం సంతోషకరమన్నారు. సీనియర్ నాయకుల అనుభవాన్ని పార్టీ బలోపేతానికి వినియోగించుకుంటామని,వారికి మండల కాంగ్రెస్ పార్టీలో సముచిత స్థానం కల్పిస్తామని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు,సంక్షేమ పథకాలను సామాజిక మాధ్యమాలతో పాటు గ్రామాల్లో ప్రజలకు వివరించి పార్టీని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో అన్నారం సర్పంచ్ పృథ్వీరాజ్, ధర్మారం సర్పంచ్ భూక్యా ఈశ్వరమ్మ నంద్యా నాయక్, గ్రామ పార్టీ అధ్యక్షుడు బానోత్ భాస్కర్,మాజీ సర్పంచ్ కదిర స్రవంతి ప్రకాష్,వార్డు సభ్యులు,మాజీ గ్రామ కమిటీ సభ్యులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువజన నాయకులు,అనుబంధ సంఘాల ప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన సర్పంచ్ నీరజ శ్రీనివాస్ గౌడ్



ఆత్మకూరు, నవంబర్ 22 (జనం సాక్షి): నీరుకుళ్ళ వాస్తవ్యులు సూరం సూర్యనారాయణ రెడ్డి భాగ్యలక్ష్మి ద్వితీయ పుత్రుడు అఖిల్ రెడ్డి సాహితి, జొన్నల రవీందర్ నాగకుమారి కుమార్తె సాహితి వివాహ వేడుక ఆదివారం రోజున సత్యసాయి కన్వెన్షన్ మడికొండ లో అంగరంగ వైభవంగా వివాహం జరిగినది. వివాహ మహోత్సవంలో నీరుకుళ్ళ సర్పంచ్ తడక నీరజ శ్రీనివాస్ గౌడ్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించినారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ జిల్లా నాయకులు కాకాని శ్రీధర్, గౌడ సంఘం నాయకులు మేడిపెల్లి శ్రీనివాస్ గౌడ్, టి యు డబ్ల్యూ జె యు పరకాల డివిజన్ జాయింట్ సెక్రెటరీ కోల రాజేందర్ గౌడ్, తదితరులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించినారు.

శ్రీ సత్యనారాయణ స్వామి ఆలయంలో కార్తీక పౌర్ణమి జాతర

ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు



దండేపల్లి, నవంబర్ 22 (జనంసాక్షి): దండేపల్లి మండలంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన గూడెం శ్రీ సత్యనారాయణ స్వామి ఆలయంలో నిర్వహించనున్న కార్తీక పౌర్ణమి జాతర ఏర్పాట్లను ఆదివారం మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, ఏసీపీ ఆర్. ప్రకాష్,లక్షెట్టిపేట సిఐ రమణ మూర్తి, ఈ ఓ సంకటాల శ్రీనివాస్ ల తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆలయ పరిసర ప్రాంతాలను, భక్తుల రాకపోకలకు సంబంధించిన ఏర్పాట్లను, వాహనాల పార్కింగ్ స్థలాలను,క్యూ లైన్,లు మరుగుదొడ్లు, త్రాగునీటి వసతులను క్షేత్రస్థాయిలో పరిశీలించి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు.కార్తీక పౌర్ణమి సందర్భంగా స్వామివారి దర్శనానికి వివిధ ప్రాంతాల నుంచి సుమారు లక్ష మంది భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున,వృద్దులకు, చిన్న పిల్లలకు ఎలాంటి ఇబ్బందులు, అసౌకర్యాలు కలగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఎమ్మెల్యే సూచించారు. ఆలయానికి వచ్చే భక్తులకు సులభంగా దర్శనం కలిగేలా4 క్యూ లైన్లను పకడ్బందీగా ఏర్పాటు చేయాలని, భక్తుల రద్దీని నియంత్రించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని ఆలయ అధికారులకు తెలిపారు.అదేవిధంగా వాహనాల పార్కింగ్ కోసం ప్రత్యేక స్థలాన్ని కేటాయించి, వాహనదారులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని సూచించారు. జాతర సమయంలో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా తగిన చర్యలు తీసుకోవాలని, ఆలయ పరిసరాల్లో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని అన్నారు. ముఖ్యంగా క్యూ లైన్ల వద్ద పోలీసు సిబ్బందిని అందుబాటులో ఉంచి భక్తులకు అవసరమైన సహాయ సహకారాలు అందించాలని పోలీసు అధికారులకు సూచించారు.కార్తీక పౌర్ణమి జాతరకు వచ్చే భక్తులు ప్రశాంత వాతావరణంలో స్వామివారిని దర్శించుకునేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు. జాతర విజయవంతంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు ముందుగానే పూర్తి చేయాలని సూచించారు.

తాడిచెర్లలో భూనిర్వాసితుల గ్రామసభ

భూ నిర్వాసితుల సంఘం అధ్యక్షుడు దండు రమేష్



మల్హర్, నవంబర్ 22(జనంసాక్షి) తాడిచెర్ల ఓసిపి బ్లాక్-1కు 500 మీటర్ల డేంజర్ జోన్లో ఉన్న వ్యవసాయ భూములు, ఇండ్లపై ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని భూ నిర్వాసితులు విజయవంతం చేయాలని తాడిచెర్ల-కాపురం భూ నిర్వాసితుల సంఘం అధ్యక్షుడు దండు రమేష్ కోరారు. ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు చొరవతో తాడిచెర్ల డేంజర్ జోన్ పరిధిలోని వ్యవసాయ భూములు, నివాస గృహాలను సేకరించడం కోసం సోమవారం రోజున ఉదయం 11.00 గంటలకు తాడిచెర్ల (పాతబంగ్లా) దగ్గర ఏర్పాటు చేస్తున్న ప్రజాభిప్రాయ సేకరణ సమావేశం జరగనుందన్నారు.ఈ సమావేశంలో కాటారం సబ్ కలెక్టర్/ భూసేకరణ అధికారితో పాటు, జిల్లా, మండల రెవిన్యూ అధికారులు ,జెన్కో అధికారులు పాల్గొంటారని పేర్కొన్నారు .2014 సంవత్సరం నుండి పరోక్షంగా, 2017 నుండి ప్రత్యక్షంగా గత 12 సంవత్సరాలుగా అనేక ఇబ్బందులు పడుతున్నామని, ఏన్నో కమిటీ తరుపున పోరాటాలు, ఉద్యమాల తర్వాత, మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆదేశాలతో డేంజర్ జోన్లోని నివాస గృహాల సేకరణ కోసం ప్రజాభిప్రాయ సేకరణ సమావేశం ఏర్పాటుచేస్తున్నారని తెలిపారు.ఈ సమావేశంలో భూ నిర్వాసితులందరూ హాజరై అధికారులు చెప్పేవిషయాలను విని, తమ తమ అభిప్రాయాలను శాంతియుతంగా అధికారులకు తెలియచేసి,ఈ సమావేశాన్ని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బండి స్వామి,ఉప సర్పంచ్ బొబ్బిలి రాజు గౌడ్,భూ నిర్వాసితుల సంఘం ఉపాధ్యక్షుడు బండి రాజయ్య, ఆర్గనైజేషన్ సెక్రటరీ తాండ్ర మల్లేష్ ,ఇందారపు చెంద్రయ్య, సురేష్ రావు, రేపాల హరీష్, దానంజయులు, మైల పోచయ్య, కోడెల వెంకన్న, పైడాకుల సమ్మయ్య, కేశారపు చంద్రయ్య,ఇందారపు శివ,ప్రభాకర్,బూడిద రాజ సమ్మయ్య,జంజర్ల ప్రశాంత్,ఇందారపు రాజపోచం,రామయ్య,కోట రాజయ్య,అజ్మతు అలీ,శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన అచలాపూర్ యువకులు



తాండూర్, నవంబర్ 22(జనం సాక్షి) రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై అచలాపూర్ గ్రామానికి చెందిన పలువురు యువకులు ఆదివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గట్టు మురళీధర్ రావు, అచలాపూర్ గ్రామ సర్పంచ్ మారిశెట్టి శ్రీనివాస్ సూచనల మేరకు మాజీ మంత్రి, ప్రస్తుత బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి సమక్షంలో ఈ చేరికలు జరిగాయి. గ్రామానికి చెందిన చిలుకూరు విష్ణు, పుప్పాల శ్రీనివాస్, మామిడి సాయికుమార్, గట్టు శ్రీనివాస్, నెమలికొండ రమాశంకర్‌లకు ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా పార్టీలో చేరిన యువకులు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్లు, తెల్ల రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ, ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన మధ్యాహ్న భోజనం వంటి పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఆప్కో చైర్మన్ గడ్డం జగన్నాథం, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గట్టు మురళీధర్ రావు, మాజీ జడ్పీటీసీ బండి పోషం, వార్డు సభ్యులు దాగం పోచయ్య, పాపయ్య, ఇందిరమ్మ కమిటీ సభ్యులు కొండు శ్రీనివాస్, ఐఎన్‌టీయూసీ నాయకులు పుట్లపల్లి రాజశేఖర్, యువ నాయకులు మారిశెట్టి శ్రీనివాస్, అడువాల సతీష్, చీర్ల కళ్యాణ్, కండ్లి కిరణ్‌తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాద బాధిత కుటుంబానికి కోటి బీమా చెక్కు అందజేత



బెల్లంపల్లి, నవంబర్ 22, (జనంసాక్షి) రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన సింగరేణి కార్మికుడి కుటుంబానికి బెల్లంపల్లి యూనియన్ బ్యాంకు కోటి రూపాయల బీమా చెక్కును అందజేసింది. గత మార్చి 23న బొక్కలగుట్ట రాళ్లవాగు సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో కెకె 5 గనిలో పనిచేసే సింగరేణి కార్మికుడు పోసిని వెంకటస్వామి మరణించాడు. స్థానిక హనుమాన్ బస్తీకి చెందిన వెంకటస్వామికి బెల్లంపల్లి యూనియన్ బ్యాంకులో జీతం ఖాతా ఉండడం వల్ల అతని నామినిగా ఉన్న భార్య సుమలతకు కోటి రూపాయల బీమా చెక్కును బ్యాంకు చీఫ్ మేనేజర్ చందన్ కుమార్, సీనియర్ మేనేజర్ తరుణ్ సింగ్, బ్యాంకు ఆర్డీవో విజయ్ సంజయ్ చేతుల మీదుగా ఈ బీమా డబ్బులను అందజేశారు. ఈ సందర్భంగా బ్యాంకు చీఫ్ మేనేజర్ చందన్ కుమార్ మాట్లాడుతూ యూనియన్ బ్యాంకు లో ఖాతా కలిగిన ప్రతి ఒక్క బ్యాంకు వినియోగదారుడు ఇన్సూరెన్స్ చేసుకోవాల్సిందిగా కోరారు.

ఈ నెల 25 నుంచి బాండ్ల ధృవీకరణ ప్రక్రియ ప్రారంభం



నిర్మల్ బ్యూరో, నవంబర్ 22,(జనంసాక్షి): అగ్రిగోల్డ్ బాధితుల బాండ్లు, నగదు రసీదుల ధృవీకరణ ప్రక్రియ ఈ నెల 25 నుంచి రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభం కానుందని జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల తెలిపారు. నిర్మల్ జిల్లా బాధితుల కోసం మంచిర్యాల జిల్లా నస్పూర్ పోలీస్‌స్టేషన్‌లో ప్రత్యేక ధృవీకరణ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. బాధితులు తమ మండలాలకు కేటాయించిన తేదీల్లో అసలు బాండ్లు, ఆధార్, పాన్‌కార్డు, బ్యాంకు పాస్‌బుక్, ఫొటో తదితర పత్రాలతో కేంద్రానికి హాజరుకావాలని సూచించారు. డిపాజిటర్ మరణించినట్లయితే నామినీ లేదా చట్టబద్ధ వారసులు అవసరమైన ధృవీకరణ పత్రాలు తీసుకురావాలన్నారు. ధృవీకరణ కేంద్రం పనిదినాల్లో ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు పనిచేస్తుందని తెలిపారు. అసలు బాండ్లను అధికారులకు అప్పగించాల్సిన అవసరం లేదని, పరిశీలన కోసం మాత్రమే చూపించాలని స్పష్టం చేశారు. మండలాల వారీగా ఫిబ్రవరి 27 నుంచి మార్చి 8, 2027 వరకు ధృవీకరణ షెడ్యూల్‌ను ప్రకటించారు. బాధితులు కేటాయించిన తేదీల్లోనే కేంద్రానికి చేరుకుని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎస్పీ కోరారు.

లక్ష బిల్వార్చన విజయవంతం చేయండి



బెల్లంపల్లి, నవంబర్ 22, (జనంసాక్షి) లోక కళ్యాణార్థం బెల్లంపల్లి పట్టణంలోని కెమికల్ హనుమాన్ ఆలయంలో నేటి లక్ష బిల్వార్చన కార్యక్రమం విజయవంతం చేయాలని ఆలయ ప్రధాన అర్చకుడు రాంభట్ల హరీష్ శర్మ కోరారు. కార్తీక మాసంలో శివ కేశవులకు ప్రీతికరమైన పవిత్ర వైకుంఠ కార్తీక చతుర్దశిని పురస్కరించుకొని నేటి సాయంత్రం 5 గంటల నుంచి చంద్ర మౌలేశ్వరుడి అభిషేకంతో పాటు లక్ష బిల్వార్చన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు ఆయన తెలిపారు. కావున ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి పట్టణ ప్రజలు అధిక సంఖ్యలో కుటుంబ సమేతంగా పాల్గొని హరి హరుల ఆశీస్సులతో పాటు సంకటమోచన ఆంజనేయుని కృపా కటాక్షాలు పొందాలని కోరారు.

ప్రతి కుటుంబానికి భరోసాగా

ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా: సర్పంచ్ రవికుమార్



తాండూర్,నవంబర్ 22(జనం సాక్షి) మంచిర్యాల జిల్లా : తాండూర్ మండలంలోని మాదారం-3 గ్రామ పంచాయతీ పరిధిలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన 'ప్రతి కుటుంబానికి ఒక భరోసా - ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా' పథకం నమోదు ప్రక్రియను ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ చందనాల రవికుమార్, లత దంపతుల ఆధ్వర్యంలో పంచాయతీ పరిధిలోని అర్హులైన లబ్ధిదారుల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేశారు. ఈ సందర్భంగా దరఖాస్తు ప్రక్రియ పూర్తయిన లబ్ధిదారులకు సర్పంచ్ చేతుల మీదుగా ఆన్‌లైన్ ఐడీ పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు వాసాల అనిల్, పంచాయతీ కార్యదర్శి కృష్ణయ్య, గ్రామ వార్డు సభ్యులు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

మండల కేంద్రంలో అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తా



నెరడిగొండ నవంబర్22(జనంసాక్షి): మండల కేంద్రంలోని విజయ్ రెడ్డి కాలనీలో ఆదివారం బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ రూ. 50 లక్షలతో సీసీ సైడ్ డ్రైన్ల నిర్మాణానికి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ మండల కేంద్రంలో అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని ,త్వరలోనే సీసీ రహిత గ్రామంగా నెరడిగొండను మార్చుతామన్నారు. ప్రతీ గల్లీలో డ్రైన్లు,సీసీ రోడ్లు పూర్తి చేస్తామన్నారు.24 గంటలు ఎమ్మెల్యే అందుబాటులో ఉంటాడని ఎలాంటి ఇబ్బందులు ఉన్న ఎప్పుడైనా తన ఇంటికి రావొచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ నీలిమ రవీందర్ రెడ్డి,మాజీ ఎంపీపీ రాథోడ్ సజన్,మాజీ జడ్పీటీసీ పండరీ,మాజీ ఉప సర్పంచ్ దేవేందర్ రెడ్డి, సాబ్లే సంతోష్,సుజీల్, అధికార ప్రతినిధి మొట్టే కిరణ్ అర్షద్ తదితరులు ఉన్నారు.

ఆత్మకూరు పిహెచ్‌సి పరిధిలో పల్స్ పోలియో



ఆత్మకూర్, నవంబర్ 22 (జనం సాక్షి): ఆత్మకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఆదివారం రోజు నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమం విజయవంతంగా జరిగింది. 0--5 సంవత్సరాల లోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేయడం జరిగింది. మొత్తం లక్ష్యంలో ఇప్పటివరకు 95% మంది చిన్నారులకు పోలియో చుక్కలు అందించడం జరిగింది.ఈ కార్యక్రమం మొత్తం 19 పోలియో బూత్‌లు ఒక మొబైల్ టీమ్ ద్వారా నిర్వహించబడింది. అదేవిధంగా, నీరుకుళ్ళ హన్మకొండ జిల్లా వైద్యాధికారి అప్పయ్య పోలియో కేంద్రాన్ని సందర్శించి కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. మిగిలిన 5% చిన్నారులకు కూడా పోలియో చుక్కలు అందించేందుకు సోమవారం, మంగళవారం ఇంటింటి సర్వే నిర్వహించి, చుక్కలు వేయించుకోని చిన్నారులను గుర్తించి వారికి పోలియో చుక్కలు వేయడం జరుగుతుంది. తల్లిదండ్రులు ఆరోగ్య సిబ్బందికి సహకరించి తమ ఐదేళ్లలోపు పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలని ఆత్మకూర్ వైద్యాధికారి డాక్టర్ కె. స్పందన కోరారు.

జీవిత బీమా కార్యక్రమాన్ని ప్రారంభించిన పసర సర్పంచ్



గోవిందరావుపేట నవంబర్ 22(జనం సాక్షి): ఆదివారం నాడు పసర గ్రామపంచాయతీలో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా నమోదు కార్యక్రమాన్ని సర్పంచ్ భూక్యా సుమలత ఆధ్వర్యంలో నిర్వహించినారు. అనంతరం భూక్య సుమలత మాట్లాడుతూ ప్రభుత్వం నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం ప్రతి ఒకరికి ఎంతగానో ఉపయోగపడుతుందని గ్రామంలో తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి కుటుంబం సోమవారం నుండి కేటాయించిన షెడ్యూల్ ప్రకారం గ్రామ పంచాయతీ కార్యాలయం నందు భీమా నమోదు చేసుకోవాలని సూచించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సప్పిడి సంజన, పంచాయతీ కార్యదర్శి కోర్నిబెల్లి సతీశ్ కుమార్, వార్డ్ సభ్యులు, హౌసింగ్ ఏఈ , గ్రామస్తులు పాల్గొన్నారు..

నిండు జీవితానికి రెండు చుక్కలు

పోలియో రహిత దేశమే మన లక్ష్యం - కొయ్యడ శ్రీనివాస్



పరకాల, నవంబర్ 22,(జనంసాక్షి): పరకాల పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ ప్రాథమిక పాఠశాలలో ఈరోజు పల్స్ పోలియో చుక్కల కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి 19వ వార్డు కౌన్సిలర్ కొయ్యడ శ్రీనివాస్ హాజరై పల్స్ పోలియో చుక్కల కార్యక్రమాన్ని ప్రారంభించారు. పుట్టినప్పటి నుండి 5 సంవత్సరాల లోపు పిల్లలకు పోలియో చుక్కలు వేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..”నిండు జీవితానికి రెండు చుక్కలు. ప్రతి పుట్టిన బిడ్డ పోలియో బారిన పడకుండా, తన బంగారు భవిష్యత్తు కోసం ఈ రెండు చుక్కలు ఎంతో అవసరం. తల్లిదండ్రులంతా తప్పకుండా తమ పిల్లలకు పోలియో చుక్కలు వేయించి, వారి బంగారు భవిష్యత్తుకు తోడ్పడాలి. పోలియో రహిత దేశంగా ముందుకు పోవాలి. పోలియోను తరిమేద్దాం.. పిల్లలకు బంగారు భవిష్యత్తు అందిద్దాం”బి అని అన్నారు.ఈ కార్యక్రమంలో 16వ వార్డు కౌన్సిలర్ బండి శ్రీధర్, ఆశా వర్కర్లు ,సౌందర్య, నిర్మల, సుభద్ర, అంగన్‌వాడీ టీచర్లు లిసునీత, మల్లికాంబలి, తల్లిదండ్రులు, పిల్లలు పాల్గొన్నారు.

ఐక్యతే గ్రామ బలం..

ఇచ్చిన హామీనే తన ధ్యేయంగా చేసుకున్న శ్రీకాంత్



దేవరుప్పుల, నవంబర్ 22 (జనం సాక్షి): ఇచ్చిన మాటకు కట్టుబడి, ప్రజలకు ఇచ్చిన హామీని నెరవేర్చడమే తన లక్ష్యమని ప్రముఖ పారిశ్రామికవేత్త, బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకుడు బబ్బూరి శ్రీకాంత్ గౌడ్ స్పష్టం చేశారు. దేవరుప్పుల మండలం పెద్దమడూరు గ్రామంలో గత సర్పంచ్ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు ఎల్లమ్మ గుడి నిర్మాణానికి ఆదివారం శ్రీకారం చుట్టారు. సర్పంచ్ పానుగంటి గిరి ఆధ్వర్యంలో గ్రామస్తులు శ్రీకాంత్ గౌడ్‌ను కలిసి విజ్ఞప్తి చేయగా, నిర్మాణానికి తాను సిద్ధంగా ఉన్నానని, గ్రామస్తులంతా ఐక్యంగా సహకరించాలని కోరారు. ఈ సందర్భంగా గ్రామస్తులు శ్రీకాంత్ గౌడ్‌ను శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ పానుగంటి గిరి, ఉప సర్పంచ్ చంద్రగిరి సంపత్ గౌడ్, దుబ్బ రాజశేఖర్ గౌడ్, నాయకపు శేఖర్ గౌడ్, హరిజన కుల పెద్దలు, కులస్తులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



శాయంపేట, నవంబర్ 22 (జనం సాక్షి) మండల కేంద్రంలోని నవోదయ పాఠశాలలో 2003-04 విద్యా సంవత్సరంలో 10వ తరగతి చదువుకున్న విద్యార్థిని విద్యార్థులు 22 ఏళ్ల తర్వాత ఆదివారం హనుమకొండలోని శ్రీయా హోటల్లో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకున్నారు. 22 సంవత్సరాల తర్వాత వివిధ ప్రాంతాల్లో ఉద్యోగ, వ్యాపార, ఉపాధి రీత్యా స్థిరపడిన విద్యార్థులంతా ఒక్కచోట కలుసు కున్నారు. ముందుగా వారికి విద్యాబోధన చేసిన ఉపాధ్యాయులకు పూల బొకేలను అందించి స్వాగతం పలికారు. అనంతరం శాలువాలతో సత్కరించి సన్మానించారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు గత జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ వారు చేస్తున్న వివిధ వృత్తులు, కుటుంబ నేపథ్యాలను పరిచయం చేసుకున్నారు. అదేవిధంగా తరగతి గదుల్లో జరిగిన మధుర స్మృతులను గుర్తు చేసుకొని సంతోషాన్ని పంచుకున్నారు. గురువు మామిడి శరత్ తో పాటు మరి కొంతమంది పూర్వ విద్యార్థులు మృతి చెందడంతో వారికి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

చిన్నారిని ఆశీర్వదించిన నాగూర్ల



నడి కూడ నవంబర్ 22 (జనం సాక్షి) : నడికూడ మండల కేంద్రానికి చెందిన వాంకే రాజు -- అరుణ దంపతుల కుమార్తె షణ్ముఖప్రియ పుష్పవతి వేడుక ఆదివారం కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, గ్రామ ప్రజల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఈ శుభకార్యానికి తెలంగాణ రైతు రుణ విమోచన కమిషన్ మాజీ చైర్మన్ నాగూర్ల వెంకటేశ్వర్లు హాజరై చిన్నారి షణ్ముఖప్రియను ఆశీర్వదించారు. వారి వెంట తెలంగాణ రైతు రక్షణ సమితి ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు వరికెల కిషన్ రావు మరియు హనుమకొండ జిల్లా అధ్యక్షులు హీంగే భాస్కర్, ఆరె సంక్షేమ సంఘం నడికూడ మండల అధ్యక్షులు లోకేటి నగేష్, ప్రభు, భాస్కర్, రాకేష్ పాల్గొన్నారు .

మండల కేంద్రంలో ఇంద్రమ్మ కుటుంబ

జీవిత బీమా కార్యక్రమాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్



పర్వతగిరి నవంబర్ 23 (జనం సాక్షి) వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం చౌటపల్లి గ్రామంలో రైతు వేదికలో ఏర్పాటు చేసిన ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా నమోదు కేంద్రాన్ని సందర్శించి, లబ్ధిదారుల పేర్ల నమోదు ప్రక్రియను పరిశీలించి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఇందులో భాగంగా ఎంపీడీవో శంకర్ నాయక్ ఎమ్మార్వో వెంకటస్వామి కార్యదర్శి అశోక్ చౌటపల్లి గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు.

వధూవరులను ఆశీర్వదించిన నాయి బ్రాహ్మణ సేవా సంఘం

జిల్లా అధ్యక్షులు కురుమిళ్ళ శ్రీనివాస్ టేకుమట్ల మండల అధ్యక్షులు మేడిపెల్లి నరేష్



టేకుమట్ల నవంబర్ 22 జనంసాక్షి : టేకుమట్ల మండలంలోని అమ్మ గార్డెన్లో జరిగిన నాయి బ్రాహ్మణ సేవా సంఘం సభ్యులు మురాహరి సదయ్య శ్రీమతి దంపతుల కూతురు ప్రత్యూష ప్రవీణ్ వివాహ మహోత్సవంలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన నాయి బ్రాహ్మణ సేవా సంఘం జిల్లా అధ్యక్షులు కురుమిళ్ళ శ్రీనివాస్ మండల అధ్యక్షులు మేడిపెల్లి నరేష్ ప్రధాన కార్యదర్శి ముత్యాల రవీందర్ కమిటీ సభ్యులు సోన్నాయి టెంకం మల్లయ్య, మురాహరి సాంబయ్య,మురాహరి కుమార్, మురాహరి రవి, మేడిపల్లి పెద్ద సారయ్య, చిన్న సారయ్య, ఓదేలు, ముల్కనూరి రాజు, దామెర సది, జిల్లా నాయకులు చేరాల రాజు, సుదర్శన్, కర్కపల్లి రవి, యూత్ నాయకులు మేడిపల్లి శివకోటి, ముత్యాల రాజు మురాహరి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నూతన గృహప్రవేశానికి హాజరైన బలరాం జాదవ్



నేరడిగొండ మండలం కుమారి గ్రామానికి చెందిన నితిన్ నూతన గృహప్రవేశ కార్యక్రమానికి రాష్ట్ర అధ్యాపకుల సంఘం ప్రధాన కార్యదర్శి బలరాం జాదవ్ హాజరై నితిన్ కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు.ఆదివారం రోజున అలాగే అదే గ్రామానికి చెందిన ఆడెపు హనుమయ్య పది రోజుల క్రితం చనిపోయారని తెలుసుకుని వారి ఇంటికి వెళ్లి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించు ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

ఆపద ఎక్కడో నేను అక్కడ ఉంటా

సర్పంచ్ గిద్దల రమేష్



బచ్చన్నపేట (జనం సాక్షి): బచ్చన్నపేట మండలంలో ఎవరికి ఏ ఆపద వచ్చిన నాకు తగిన సహాయం చేసి ఆదుకోవడంలో ముందుంటానని బచ్చన్నపేట మండలంలోని పడమటి కేశపూర్ గ్రామ మాజీ సర్పంచ్ గిద్దెల రమేష్ అన్నారు. ఆదివారం గత కొన్ని రోజుల క్రితం చనిపోయిన తేలు కంటి భరత్ కుటుంబానికి ఆర్థిక సహాయాంక పదివేల రూపాయలు అందించి ఆయన మానవత్వం చదువుతున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భరత్ అకాల మృతి కుటుంబానికి తీరనిలోటని అన్నారు. భరత్ తల్లి అరుణ.సోదరుడు సాయి ప్రదీవ్ కుటుంబ సభ్యులు ఉన్నారు.

ప్రజా అభిప్రాయ సేకరణపై గ్రామసభ

తహసిల్దార్ రవికుమార్

మల్హర్, నవంబర్ 22(జనంసాక్షి) తాడిచెర్ల ఓసిపి కోల్ బ్లాక్-1 పరిధిలో డేంజర్ జోన్లో ప్రజాభిప్రాయ భూసేకరణపై సోమవారం పాతబస్టాండ్ వద్ద గ్రామసభ,బహిరంగ ప్రజాభిప్రాయ సేకరణ, విచారణ నిర్వహించనున్నామని ఈ సభను డేంజర్ జోన్లో వ్యవసాయ భూములు,ఇండ్లు కోల్పోతున్న భూ నిర్వాసితులు అందరూ హాజరై తమ అభిప్రాయాలను శాంతియుతంగా తెలియజేయాలని మండల తహశీల్దార్ రవికుమార్ ఆదివారం ఒక ప్రకటనలో కోరారు.

ఇంటిగ్రేటెడ్ స్కూల్ కోసం కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలు



కొడకండ్ల, నవంబర్ 22 (జనం సాక్షి);- కొడకండ్ల మండల కేంద్రంలోనే ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఏర్పాటు చేయాలనే డిమాండ్ తో ఇంటిగ్రేటెడ్ పాఠశాల సాధన సమితి జేఏసీ ఆధ్వర్యంలో కొడకండ్ల మండల కేంద్రంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు ఆదివారం 5వ రోజుకు చేరుకున్నాయి. 5వ రోజులో భాగంగా మండల కేంద్రంలోని బస్టాండ్ చౌరస్తాలో మానవహారం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జేఏసీ ప్రతినిధులు మాట్లాడుతూ ఇంటిగ్రేటెడ్ స్కూల్ కొడకండ్ల మండల కేంద్రంలోనే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

వార్డు సభ్యులకు ప్రభుత్వం రూ.3 వేల 500 గౌరవ వేతనం అందించాలి

ఎంసిపిఐయు చెన్నారావుపేట మండల కార్యదర్శి జన్ను రమేష్



చెన్నారావుపేట, నవంబర్ 22 (జనం సాక్షి): వార్డు సభ్యులకు ప్రభుత్వం రూ.3 వేల 500 గౌరవ వేతనం అందించాలని ఎంసిపిఐయు చెన్నారావుపేట మండల కార్యదర్శి జన్ను రమేష్ డిమాండ్ చేశారు. చెన్నారావుపేట మండల కేంద్రంలో ఆదివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. స్థానిక గ్రామపంచాయతీ ఎన్నికలలో వార్డు సభ్యులు ప్రజల చేతనే ఎన్నుకోబడిన ప్రజా ప్రతినిధులే నన్నారు.వారికి కూడా రాష్ట్ర ప్రభుత్వం గౌరవ వేతనంగా రూ.3వేల 500 వేతనంగా చెల్లించాలని, గ్రామాలలో అభివృద్ధి శిలాఫలకాలపై వార్డు సభ్యుల పేర్లు పెట్టాలని, వార్డు సభ్యులు మరణిస్తే రూ.5 లక్షల ఎక్స్ గ్రేషియా అందించాలని కోరారు. అదేవిధంగా ప్రత్యేక ఆరోగ్య భద్రత కార్డులను జారీ చేయాలని డిమాండ్ చేశారు.

చలో మేడారం' సన్నాహక సమావేశానికి తరలిన చిట్యాల ఉద్యమకారులు

ఉద్యమకారుల హామీలను వెంటనే అమలు చేయాలి: జన్నె యుగేందర్

కేకే కమిటీ ప్రక్రియను వేగవంతం చేయాలని డిమాండ్



చిట్యాల, నవంబర్ 22(జనం సాక్షి):తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో మేడారంలో నిర్వహించనున్న 'చలో మేడారం మహాపాదయాత్ర' సన్నాహక రాష్ట్రస్థాయి విస్తృత సమావేశానికి చిట్యాల మండల ఉద్యమకారులు ఆదివారం పెద్ద సంఖ్యలో తరలివెళ్లారు. మండల అధ్యక్షుడు జన్నె యుగేందర్ ఆధ్వర్యంలో నాయకులు, ఉద్యమకారులు సమావేశానికి బయలుదేరారు. ఈ సందర్భంగా జన్నె యుగేందర్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం మలిదశ ఉద్యమంలో ఎన్నో కష్టనష్టాలను ఎదుర్కొని పోరాడిన ఉద్యమకారులకు నేటికీ తగిన గుర్తింపు, గౌరవం, న్యాయం దక్కడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన మాటతో పాటు కాంగ్రెస్ మేనిఫెస్టోలో పేర్కొన్న ఉద్యమకారుల సంక్షేమ హామీలన్నింటినీ వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యమకారుల సమస్యల పరిష్కారానికి ఏర్పాటు చేసిన కేకే కమిటీ తన ప్రక్రియను వేగవంతం చేయాలని కోరారు. అలాగే ఉద్యమకారుల వివరాల నమోదుకు రూపొందిస్తున్న ప్రత్యేక వెబ్‌సైట్‌ను వెంటనే ప్రారంభించి, అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యమ నాయకుడు కాట్రేపుల కుమార్‌తో పాటు మండల నాయకులు కన్నెబోయిన అశోక్, కంచర్ల కుమార్, దొడ్డె శంకర్, బోట్ల రవి, బయగాని గణపతి, మర్రి నరేష్, జంబుల చంద్రమౌళి, గోర్రె సతీష్, శ్రీరాం సదయ్య, బోగం నర్సయ్య, గురుకుంట్ల కిరణ్, వైనాల శ్రీను, కాట్రేపుల రాజయ్య, ఇంచర్ల శ్రీను, కీసరి రాజిరెడ్డి, రత్న భాస్కర్, కొమురవెల్లి రాజు, దొడ్డె నాగరాజు, చల్ల రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మాజీ స్టాఫ్ రిపోర్టర్ వంశీకృష్ణ మాతృమూర్తి బొడ్డు దేవేంద్ర మృతి

మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన టీఎస్‌జేయూ నేతలు

పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన జర్నలిస్టు సంఘం నాయకులు



జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, (జనంసాక్షి): జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రానికి చెందిన మాజీ స్టాఫ్ రిపోర్టర్ వంశీకృష్ణ మాతృమూర్తి బొడ్డు దేవేంద్ర అనారోగ్యంతో బాధపడుతూ శనివారం మృతి చెందారు. ఆమె మృతి వార్త తెలుసుకున్న జర్నలిస్టు వర్గాల్లో విషాదం నెలకొంది. వంశీకృష్ణ కుటుంబానికి పలువురు జర్నలిస్టులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, సన్నిహితులు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ నేపథ్యంలో తెలంగాణ స్టేట్ జర్నలిస్టు యూనియన్ (టీఎస్‌జేయూ) నాయకులు భూపాలపల్లి పట్టణంలోని ఎండీ క్వార్టర్స్, 17వ ఓ బ్లాక్ సమీపంలోని మృతురాలి నివాసానికి ఆదివారం చేరుకున్నారు. బొడ్డు దేవేంద్ర భౌతికకాయానికి పూలు చల్లి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆమె కుమారుడు వంశీకృష్ణతో పాటు కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. మాతృమూర్తిని కోల్పోయిన బాధను దిగమింగుకుని కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని ఓదార్చారు. దేవేంద్ర మృతి పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేస్తూ ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. ఈ సందర్భంగా టీఎస్‌జేయూ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ పావుశెట్టి శ్రీనివాస్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి తడుక సుధాకర్, జిల్లా అధ్యక్షుడు ఎడ్ల సంతోష్, జిల్లా కార్యదర్శి దొమ్మాటి రవీందర్ తదితరులు మృతురాలి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. జర్నలిస్టు కుటుంబంలో చోటుచేసుకున్న ఈ విషాద సమయంలో అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఈ పరామర్శ కార్యక్రమంలో స్థానిక జర్నలిస్టులు, వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు, బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు పాల్గొని బొడ్డు దేవేంద్రకు ఘనంగా నివాళులర్పించారు.

పేదల ఇంటి కల నేరవేర్చిన కాంగ్రెస్ ప్రభుత్వం

అబ్బాయిపాలెంలో ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం

జిల్లా కాంగ్రెస్ నాయకులు ఒంటికొమ్ము యుగంధర్ రెడ్డి



మరిపెడ నవంబర్ 22(జనంసాక్షి) ఇల్లు లేని నిరుపేద కుటుంబాలకు సొంత ఇంటి కలను సాకారం చేయాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం పేదల జీవితాల్లో కొత్త ఆశలను నింపుతోందని జిల్లా కాంగ్రెస్ నాయకులు ఒంటికొమ్ము యుగంధర్ రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని గ్రామంలోనీ అబ్బాయి పాలెం గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు పూర్తి చేసుకున్న లబ్ధిదారురాలు, రాయల ఉమేష్ నూతన గృహంలో నిర్వహించిన గృహప్రవేశ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా యుగంధర్ రెడ్డి మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పేదలకు గౌరవప్రదమైన నివాసం కల్పించాలనే సంకల్పంతో ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని పారదర్శకంగా అమలు చేస్తోందన్నారు. అర్హులైన ప్రతి నిరుపేద కుటుంబానికి దశలవారీగా ఇళ్లను మంజూరు చేసి, సొంత ఇంటి కలను నెరవేర్చేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు.ఇందిరమ్మ ఇళ్లు కేవలం గోడలు, పైకప్పు మాత్రమే కాకుండా పేద కుటుంబాలకు భద్రత, ఆత్మగౌరవం, సామాజిక భరోసాను అందించే సంక్షేమ కార్యక్రమమని ఆయన అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పక్కా ఇళ్ల నిర్మాణానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తూ పేదల జీవన ప్రమాణాలను మెరుగుపరిచేందుకు కృషి చేస్తోందని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బోడ సోమన్న, ఉప సర్పంచ్ ఎస్.కె షరీఫ్, వార్డు సభ్యులు జినక ఉపేందర్, మాజీ ఎంపీటీసీ వీరయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ రాయల రవి, గ్రామ కారోబర్ అలవాల యాదగిరి, భవన నిర్మాణ కార్మిక సంఘం సిఐటియు జిల్లా అధ్యక్షులు కొండ ఉప్పలయ్య, తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ఉద్యమకారులను గుర్తించాలి

లింగ మల్ల సడవల్ రావు



మహా ముత్తారం నవంబర్ 22 (జనం సాక్షి) తెలంగాణ ఉద్యమకారులను గుర్తించాలని సైకిల్ మోటార్‌పై బయలుదేరిన ఉద్యమకారులు ఆదివారం మండల తెలంగాణ ఉద్యమకారులు చలో మేడారం సైకిల్ మోటార్‌పై బయలుదేరిన ఉద్యమకారులు. ఈ సందర్భంగా లింగమల్ల సడవలరావు అధ్యక్షులు మాట్లాడుతూ ఏదైతే ఎలక్షన్స్‌కు ముందు 2023లో కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులకు ఏదైతే ఎలక్షన్ ముందు మేని పేస్టులో ఉద్యమకారులను ఆదుకుంటామని ప్రతి ఉద్యమకారుడికి అర్హులైన ఉద్యమకారులకు 250 గజాల భూమి మరియు ఇందిరమ్మ ఇల్లును పెన్షన్స్ ఉద్యమకారుడిగా గుర్తింపు కార్డులు ఇస్తామని 2023 లో కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు రేవంత్ రెడ్డి మేడారం పాదయాత్రలో ఉద్యమకారులకు మాట ఇచ్చారని అన్నారు. కేకే కమిటీ వేసి ఆరు నెలలు అయినప్పటికీ కేకే కమిటీ ఇంకా మమ్మల్ని ఇక గుర్తించలేదని తెలిపారు. ఇప్పటికైనా చలో మేడారం ఉద్యమకారుల తోనైనా సమ్మక్క సారక్క వానదేవతల దర్శనం తోనైనా రేవంత్ రెడ్డి సీఎం మేనిఫెస్టో చైర్మన్ శ్రీధర్ బాబు గారి మనసు కరిగి మాకు ఇచ్చిన మాట నిలబెట్టాలని సమ్మక్క సారక్కను మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాం తెలిపారు. కేకే కమిటీ ఒక నిర్ణయానికి వచ్చి ఉద్యమకారుల వెబ్సైటు ఓపెన్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కంకణాలతిరుపతిరెడ్డి ఎండి ఇంతజ్ బెగ్ కలవచర్ల రాజు బానోతు రాజు నాయక్. ఆటో శేఖర్ డాక్టర్ రవి రత్నా జనార్ధ్ పాల్గొన్నారు.

గుడుంబా బట్టీపై పోలీసుల దాడి

30 లీటర్ల గుడుంబా స్వాధీనం.. ఇద్దరిపై కేసులు నమోదు

గోవిందరావుపేట నవంబర్22 (జనం సాక్షి) : మండలంలో గుడుంబా తయారీ స్థావరాలపై పసర పోలీసులు మెరుపుదాడి చేశారు. రాంనగర్ గ్రామంలో ఇంట్లోనే గుడుంబా బట్టీ నిర్వహిస్తున్న ఇద్దరిని అదుపులోకి తీసుకుని, 30 లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకున్నారు.పక్కా సమాచారం మేరకు పసర ఎస్.ఐ .ఎస్.కె. తాజుద్దీన్ తన బృందంతో దాడి చేయగా, జరుపుల శ్రీకాంత్, విజయ్‌కాంత్ గుడుంబాను క్యాన్లలో నింపి తరలించే సమయంలో పట్టుబడ్డారు. ఇద్దరిపై కేసులు నమోదు చేసినట్లు ఎస్.ఐ. తెలిపారు.గుడుంబా, నాటుసారా, అక్రమ మద్యం తయారీ, విక్రయాలపై ఉక్కుపాదం మోపుతామని, సమాచారం అందిన వెంటనే దాడులు నిర్వహించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ హెచ్చరించారు.గుడుంబా స్థావరంపై పోలీసుల దాడితో మండలంలో అక్రమ గుడుంబా తయారీదారుల్లో వణుకు మొదలైంది.

బిక్షమయ్య కుటుంబాన్ని పరామర్శించిన పల్లా సుందర్ రాంరెడ్డి



దేవరుప్పుల, నవంబర్ 22 (జనం సాక్షి) దేవరుప్పుల మండలం నిర్మల గ్రామానికి చెందిన మేడ బిక్షమయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పల్లా సుందర్ రాంరెడ్డి మృతుడి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా మృతుడి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసి, వారికి మనోధైర్యం కల్పించారు.

విద్యుత్ తీగల పైన తాటిపత్రి



ఎల్కతుర్తి నవంబర్ 22 జనం సాక్షి మండలములోని దామెర గ్రామములో ఐకెపి వడ్ల కొనుగోలు కేంద్రము వద్ద గాలికి రైతు పరూధ ఎగిరి 11కెవి విద్యుత్ తీగలపై చిక్కింది అటుగా వెళ్తున్న కొందరి రైతులు చూసి భయాందోళన ఉన్నారు కింద వడ్ల బస్తాలు ఉన్నందున రైతులు తీవ్రంగా భయముతో ఉండి వెంటనే సంబధిత అధికారులకు పోన్ చేసి విద్యుత్ సరఫరాను నిలిపి వేసి అనంతరం పరదా తీసి ఊపిరి పీల్చుకున్నారు.

చలో వరంగల్ తరలిన ఆత్మకూరు మాదిగ జాగృతి

పగిడీలు ధరించిన మాదిగ మహారాజులు



ఆత్మకూరు, నవంబర్ 22 (జనం సాక్షి): ఆదివారం ఆత్మకూరు మండలం లోని వివిధ గ్రామాల నుండి చలో వరంగల్ పోచమైదాన్ నుండి అంబేద్కర్ సెంటర్ వరకు పాదయాత్ర లో పాల్గొనడానికి బయలుదేరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాదిగ మహారాజుల జాగృతి జిల్లా ఇంచార్జ్ మైదం రవి, ఆత్మకూరు మండల ఇంచార్జ్ బాగాది రజినీకాంత్ ,మంద రవీ, పెరుమాండ్ల శ్రీనివాస్, మంద బిక్షపతి, సంగె రాజు, మందపల్లి సునీల్ , ఎర్ర నాగరాజు , స్వామి తదితరులు పాల్గొన్నారు.

కోడిపందాల స్థావరాలపై పోలీసుల దాడి



మహదేవపూర్, నవంబర్ 22 (జనంసాక్షి): మహదేవపూర్ మండలంలోని బెగూలూర్ గ్రామంలో కోడిపందాలు నిర్వహిస్తున్న స్థావరంపై ఆదివారం పోలీసులు దాడి చేశారు. ఈ దాడిలో ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకోగా, మరో ఆరుగురు పరారైనట్లు ఎస్ఐ సాంబమూర్తి తెలిపారు. ఆదివారం బెగూలూర్ గ్రామంలో కోడిపందాలు నిర్వహిస్తున్నట్లు పోలీసులకు అందిన సమాచారం మేరకు స్థావరంపై దాడి నిర్వహించారు. ఈ సందర్భంగా కోడిపందాల జూదంలో పాల్గొన్న బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన పిడుగు తిరుపతి, ఇప్పలపల్లి గ్రామానికి చెందిన కావేటి రమేష్‌ను పోలీసులు పట్టుకున్నారు. పరారైన వారిలో బెగూలూర్ కు చెందిన కారు గణేష్, కారు శ్రీకాంత్, కొయ్యల దాస్, ఆకుల వెంకన్న, కారుమల్లయ్య, సూరారంకు చెందిన రాకేష్‌గా గుర్తించినట్లు పోలీసులు తెలిపారు. పోలీసులు సంఘటనా స్థలం నుంచి రెండు మొబైల్ ఫోన్లు (రెడ్‌మీ, వివో), రూ.500 నగదు, ఆరు ద్విచక్ర వాహనాలు, మూడు కోడిపుంజులను స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనకు సంబంధించి పట్టుబడిన ఇద్దరితో పాటు పరారీలో ఉన్న మరో ఆరుగురిపై కేసు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ సాంబమూర్తి వెల్లడించారు.

వివాహ వేడుకలకు హాజరై దంపతులను ఆశీర్వదించిన టీఎస్‌జేయూ నాయకులు



జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, (జనంసాక్షి): గణపురం మండలం లక్ష్మారెడ్డిపల్లి గ్రామంలోని శ్రీ రామలింగేశ్వర అభయాంజనేయ స్వామి దేవాలయ అర్చకులు రాజ్ కుమార్ -- శృతి నూతన దంపతుల వివాహ రిసెప్షన్ వేడుకలతో పాటు, కొయ్యల గౌతమ్ గౌడ్ -- శ్రేయ వివాహ మహోత్సవానికి తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ (టీఎస్‌జేయూ) నాయకులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. చెల్పూర్‌లో ఘనంగా నిర్వహించిన రాజ్ కుమార్ -- శృతి వివాహ రిసెప్షన్ వేడుకకు టీఎస్‌జేయూ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ పావుశెట్టి శ్రీనివాస్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి తడుక సుధాకర్, జిల్లా అధ్యక్షుడు ఎడ్ల సంతోష్, జిల్లా ఉపాధ్యక్షుడు గట్టు రవీందర్ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన దంపతులను శాలువాలతో సత్కరించి, పుష్పగుచ్ఛాలు అందజేసి వివాహ శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా మొరంచపల్లిలో జరిగిన కొయ్యల గౌతమ్ గౌడ్ -- శ్రేయ వివాహ మహోత్సవానికి కూడా యూనియన్ నాయకులు హాజరై నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేసి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా నూతన దంపతులు ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో, సుఖసంతోషాలతో నిండు నూరేళ్లు కలిసిమెలిసి జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమాల్లో లక్ష్మారెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ వీరమల్ల సంపత్ రెడ్డి, మాజీ సర్పంచ్ ఒద్దుల అశోక రెడ్డి, శ్రీశాంత్, విద్యత్ తదితరులు పాల్గొన్నారు.

మిత్రుడి కుటుంబానికి

అండగా 2006-07 పదో తరగతి బ్యాచ్ మిత్రులు

రూ.10,000 ఆర్థిక సహాయం అందజేత



బచ్చన్నపేట (జనం సాక్షి): మానవత్వం, మిత్రత్వం, సామాజిక బాధ్యతకు ప్రతీకగా 2006--07 పదో తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు తమ ఉదారతను చాటుకున్నారు. తమ తోటి మిత్రుడు అల్వాల మహేందర్ తండ్రి ఎల్లయ్య మరణించడంతో, ఆయన కుటుంబానికి కష్టసమయంలో అండగా నిలవాలనే ఉద్దేశంతో 2006--07 పదో తరగతి బ్యాచ్ మిత్రులందరూ తమవంతు సహకారం అందించారు.ఈ క్రమంలో దశదిన కర్మ సందర్భంగా బ్యాచ్ మిత్రులందరి సహకారంతో రూ.10,000 ఆర్థిక సహాయాన్ని అల్వాల మహేందర్ కుటుంబానికి అందజేయడం జరిగింది. చదువుకునే రోజుల్లో ఏర్పడిన స్నేహబంధం సంవత్సరాలు గడిచినా చెక్కుచెదరకుండా ఉండటమే కాకుండా, కష్టసమయంలో ఒకరికొకరు అండగా నిలవడం ఎంతో అభినందనీయమని పలువురు పేర్కొన్నారు. స్నేహం అంటే కేవలం కలుసుకోవడం, సంతోషాలను పంచుకోవడం మాత్రమే కాదని, ఆపద సమయంలో తోటి మిత్రుడికి ధైర్యాన్ని ఇచ్చి, అతని కుటుంబానికి అండగా నిలవడమే నిజమైన మిత్రత్వమని ఈ సందర్భంగా చాటిచెప్పారు.ఈ ఆర్థిక సహాయ కార్యక్రమానికి సహకరించిన 2006--07 బ్యాచ్ మిత్రులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. భవిష్యత్తులోనూ ఇలాంటి సేవా కార్యక్రమాలను కొనసాగిస్తూ స్నేహబంధంతో పాటు సామాజిక బాధ్యతను కూడా ముందుకు తీసుకెళ్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పైసా రాజశేఖర్, అల్వాల రాజు, కర్రె అన్వేష్ , బాలరాజ్, శివకుమార్, సద్దాం, రవి, పైసలు పాల్గొన్నారు.

నియోజకవర్గంలో విద్యా రంగానికి పెద్ద పీట

స్టేషన్ ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి 15ఏళ్ళు ఎమ్మెల్యేగా ఉన్న వ్యక్తి విద్యారంగాన్ని గాలికి వదిలేసాడు

స్టేషన్ ఘన్‌పూర్,నవంబర్ 22 (జనం సాక్షి) : కాంగ్రెస్ ప్రభుత్వంలో నియోజకవర్గంలో విద్యా రంగానికి పెద్ద పీట వేస్తుందని స్టేషన్ ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. 15 ఏళ్ళు ఎమ్మెల్యేగా ఉండి నియోజకవర్గంలో విద్యా రంగా న్ని గాలికి వదిలేసి, విద్యార్థులకు కనీస మౌలిక వసతులు కల్పించలేని వ్యక్తి ఈ రోజు విమర్శలు చేయడం సిగ్గుచేటని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. స్టేషన్ ఘనపూర్ పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ 15 ఏళ్ల పాటు ఎమ్మెల్యేగా పనిచేసిన మాజీ ఎమ్మెల్యే రాజయ్య నియోజకవర్గంలో విద్యారంగ అభివృద్ధిని పట్టిం చుకోకుండా గాలికి వదిలేసాడని ఆరోపించారు. నియోజకవర్గానికి మంజూరు అయిన గురుకుల పాఠశాలలకు కనీసం పక్కా భవనాలు కూడా నిర్మించలేని వారు ఇప్పుడు అభివృద్ధి పనులపై విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందని మండిప డ్డారు. 10ఏళ్ల బిఆర్ఎస్ పాలనలో విద్యా వ్యవస్థ భ్రష్టుపట్టిందని అన్నారు. విద్యారంగాన్ని నిర్లక్ష్యం చేసిన గత పాలకులు నేడు విద్యా సంస్కరణలు, అభివృద్ధి గురించి మాట్లాడటం హాస్యాస్పదమని తెలిపారు. తాను విద్యారంగానికి అత్యంత ప్రాధా న్యత ఇస్తానని, గతంలో ఎమ్మెల్యేగా, మంత్రిగా పనిచేసిన సమయంలో అనేక విద్యాసంస్థలను ఏర్పాటు చేయడంతో పాటు మండల కేంద్రాల్లో జూనియర్ కళాశాలల ఏర్పాటు, పాఠశాలల స్థాయి పెంపునకు కృషి చేశానని తెలిపారు. 2023లో ఎమ్మెల్యేగా ఎన్నికైన తర్వాత స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గంలో ఒక్క విద్యారంగ అభివృద్ధికే 300 కోట్లు ఖర్చు చేస్తున్నట్లు వెల్లడిం చారు. నియోజకవర్గంలో అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్ ను చిల్పూర్ లో ఏర్పాటు చేస్తున్నామని కడియం తెలిపారు. ఇందుకు సంబంధించిన టెండర్లు, అగ్రిమెంట్ పూర్తయిందని, త్వరలోనే శంకుస్థాపన చేయనున్నట్లు చెప్పారు. ధర్మసాగర్ మండలం నారాయణగిరిలో తెలంగాణ పబ్లిక్ స్కూల్ నిర్మాణానికి టెండర్లు, ఒప్పంద ప్రక్రియ పూర్తయిందని, త్వరలో పనులు ప్రారంభిస్తామ న్నారు. స్టేషన్ ఘన్‌పూర్‌లో డిగ్రీ కళాశాల భవన నిర్మాణానికి 6.10 కోట్లు కేటాయించినట్లు వివరిం చారు. కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల్లో మరుగుదొడ్లు, అదనపు తరగతి గదులు, వసతి గృహాల నిర్మాణానికి 6కోట్లు మంజూరు చేశామని తెలిపారు. లింగాలఘణపురం మోడల్ స్కూల్‌లో 15 ఏళ్లుగా అసంపూర్తిగా ఉన్న హాస్టల్ భవన నిర్మాణాన్ని పూర్తిచేసేందుకు1.50 కోట్లుకేటాయిం చామని చెప్పారు. నియోజకవర్గంలోని పలు పాఠ శాలలకు ప్రహరీ గోడల నిర్మాణం కోసం సుమారు రూ.10 కోట్లు వెచ్చించినట్లు వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగంలో సమూల మార్పులకు శ్రీకారం చుట్టిందని పేర్కొన్నారు. భవిష్యత్తులో ప్రతి మండలానికి ఇలాంటి విద్యాసంస్థలను విస్తరించే ఆలోచన ప్రభుత్వానికి ఉందన్నారు. నియోజకవర్గంలోని విద్యాసంస్థల అభివృద్ధిపై రాజయ్య ఎమ్మెల్యేగా ఉన్న సమయంలోఎందుకు దృష్టి పెట్టలేదని కడియం ప్రశ్నించారు. పాఠశాల లు,జూనియర్ కళాశాలలకు అవసరమైన భవనా లు కల్పించలేకపోయిన గత



పాలకులు ఇప్పుడు విద్యారంగ అభివృద్ధిపై విమర్శలు చేయడం సరి కాదన్నారు. బీఆర్ఎస్ పాలనలో విద్యావ్యవస్థ ను నిర్లక్ష్యం చేశారని, విద్యారంగంపై సమగ్ర విధా నం రూపొందించడంలోనూ విఫలమయ్యారని విమర్శించారు. నియోజకవర్గంలో విద్యతో పాటు వైద్య, రెవెన్యూ రంగాల్లోనూ అభివృద్ధి పనులు చేపడుతున్నామని చెప్పారు. రెవెన్యూ డివిజన్ కార్యాలయ సముదాయానికి 26 కోట్లు, 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణానికి 45కోట్లు నిధులు కేటాయించి పనులు కొనసాగిస్తున్నట్లు వివరించారు. పాఠశాలలు, ఆసుపత్రులు, సాగు నీటి ప్రాజెక్టుల నిర్మాణంలో కమీషన్లు, ప్యాకేజీల ఆరోపణలు చేయడం బాధ్యతారాహిత్యమని అన్నారు.ఏ వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. సాగునీరు, విద్య, వైద్యం తన ప్రధాన ప్రాధాన్యతలని స్పష్టం చేశారు. రాబోయే ఆరు నుంచి ఏడు నెలల్లో తాగునీరు, పశువుల నీటి అవసరాలకు ఇబ్బందులు తలెత్తకుండా గోదావరి జలాలను ధర్మసాగర్, స్టేషన్ ఘన్‌పూర్, అశ్వారా వుపల్లి, నవాబుపేట రిజర్వాయర్లలో సరిపడా నీటి నిలువలను అందుబాటులో ఉంచినట్లు తెలిపారు.కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించింది, దాని వైఫల్యాలు వెలుగులోకి వచ్చింది బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనేనని కడియం వ్యాఖ్యానిం చారు.కాంగ్రెస్ ప్రభుత్వంప్రాజెక్టును పేల్చిందంటూ కేటీఆర్ చేస్తున్న ఆరోపణలకు ఆధారాలుంటే అప్పట్లోనే ఎందుకు ఫిర్యాదు చేయలేదని ప్రశ్నిం చారు. హరీశ్‌రావుకు కేసీఆర్ పూర్తి స్వేచ్ఛ ఇవ్వ డం లేదని, కేటీఆర్‌కే అధిక ప్రాధాన్యత ఇస్తున్నా రని వ్యాఖ్యానించారు. ప్రజల్లోకి వెళ్లి సమస్యలపై పోరాడటానికి బదులుగా ఉనికిని చాటుకునేందు కే హరీశ్‌రావు రోజుకో ప్రెస్‌మీట్ నిర్వహిస్తున్నార ని విమర్శించారు. అనంతరం పలువురు రైతులు కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తీసుకురాకుండానే పొలాల వద్ద వ్యాపారులకు విక్రయిస్తున్నారని తెలిపారు. మార్కెట్‌లో మెరుగైన ధర లభిస్తుండ టంతో రైతులు నేరుగావిక్రయాలకు మొగ్గు చూపు తున్నారని, కొనుగోలు కేంద్రాలకు ధాన్యం వచ్చిన వెంటనే సేకరణ చేపడుతున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ మారు జోడు రాంబాబు, మున్సిపల్ చైర్మన్ తాటికొండ వినయ్ కుమార్,మండల పార్టీ అధ్యక్షులు జూలు కుంట్ల శిరీష్ రెడ్డి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు అంబటి కిషన్ రాజ్, గాదె మహేందర్ రెడ్డి, సీని యర్ నాయకులు లింగాల జగదీష్ చందర్ రెడ్డి, బెలిదే వెంకన్న, బూర్ల శంకర్, పట్టణ అధ్యక్షులు అంబటి కిషన్ రాజు, కౌన్సిలర్లు, వివిధ గ్రామాల సర్పంచులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అత్యవసర వేళ ఆపద్బాంధవులుగా 108 సిబ్బంది



జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, (జనంసాక్షి): అత్యవసర సమయంలో సకాలంలో స్పందించి గర్భిణికి అండగా నిలిచి అంబులెన్స్‌లోనే సురక్షిత ప్రసవం చేసిన 108 సిబ్బంది మానవత్వం, వృత్తి నిబద్ధతను చాటుకున్నారు. ఈ ఘటన ఆదివారం భూపాలపల్లి మండలం జంగేడు గ్రామంలో చోటుచేసుకుంది. జంగేడు గ్రామానికి చెందిన ఏగిడి చరణ్ భార్య లాస్య (22) పురిటి నొప్పులతో బాధపడుతుండటంతో కుటుంబ సభ్యులు 108 అంబులెన్స్‌కు ఫోన్ చేశారు. సమాచారం అందుకున్న వెంటనే గణపురం 108 అంబులెన్స్ సిబ్బంది ఈఎంటీ బాలరాజు, పైలట్ విజయ్ హుటాహుటిన గ్రామానికి చేరుకున్నారు. లాస్యను అంబులెన్స్‌లో ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో పురిటి నొప్పులు తీవ్రం కావడంతో పరిస్థితిని గుర్తించిన సిబ్బంది తక్షణమే స్పందించారు. ఈఎంటీ బాలరాజు, పైలట్ విజయ్ సమన్వయంతో వ్యవహరించి అంబులెన్స్‌లోనే ప్రసవం చేయించారు. దీంతో లాస్య పండంటి మగబిడ్డకు జన్మనిచ్చింది. అనంతరం తల్లీబిడ్డలను మెరుగైన వైద్య సేవల నిమిత్తం భూపాలపల్లి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి చేర్చారు. అత్యవసర సమయంలో ఏమాత్రం ఆలస్యం చేయకుండా స్పందించి, మార్గమధ్యంలోనే ప్రసవం చేయించి తల్లీబిడ్డల సంరక్షణకు తోడ్పడిన 108 సిబ్బంది బాలరాజు, విజయ్‌లకు లాస్య కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

స్మార్ట్ కార్డుల పంపిణీ,వడ్లు కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభోత్సవ కార్యక్రమం

ప్రారంభించిన దుంపెల్లి గూడెం సర్పంచ్ బానోత్ సీతారాం



గోవిందరావుపేట నవంబర్ 22(జనం సాక్షి) : ఆదివారం నాడు దుంపెల్లి గూడెం గ్రామ సర్పంచ్ బానోత్ సీతారాం ఆధ్వర్యంలో స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ కార్యక్రమం, ఐకెపి ఆధ్వర్యంలో వడ్లు కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా సర్పంచ్ పాల్గొన్నారు. అనంతరం సర్పంచ్ సీతారాం మాట్లాడుతూ రైతులు వడ్లు కొనుగోలు సెంటర్లను ఉపయోగించుకోవాలని అన్నారు. స్మార్ట్ పేషెంట్ కార్టూన్ కూడా అందరూ గ్రామపంచాయతీ ఆవరణకు వచ్చి తీసుకోవాలని ఆయన గ్రామ ప్రజలకు సూచించినారు. ఈ కార్యక్రమంలో రేగ కళ్యాణి, ఉప సర్పంచ్ బండి రాజశేఖర్, రేషన్ డీలర్ భూక్యరాజు,రాంనగర్ సర్పంచ్ ఆలోత్ ప్రవంతి, సిసిలు,గ్రామ పెద్దలు, సిఏలు మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

పాఠశాల పురోభివృద్ధికి పూర్వ విద్యార్థుల ఆత్మీయ కానుక

- తిమ్మంపేట ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి రూ.20 వేల విరాళం అందజేత
- పాఠశాల పూర్వ వైభవం కోసం కృషి చేస్తున్న గ్రామ సర్పంచ్ మోడెం శ్రీలత మల్లేశంకు ఘన సన్మానం



దుగ్గొండి, నవంబర్ 22 (జనంసాక్షి): చదువు నేర్పిన పాఠశాలను విద్యాబుద్ధులు అందించిన గురువులను, చిన్ననాటి జ్ఞాపకాలను జీవితంలో ఎన్నటికీ మరువలేమని నిరూపించారు తిమ్మంపేట పాఠశాలకు చెందిన 1998-99 విద్యా సంవత్సరపు పూర్వ విద్యార్థులు పాఠశాల పురోభివృద్ధికి విరాళాలు అందించారు. ఆదివారం స్థానిక పాఠశాలలో గ్రామ సర్పంచ్ మోడెం శ్రీలతను ఘనంగా సన్మానించారు. సుమారు 27 సంవత్సరాల క్రితం తిమ్మంపేట గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసించి, నేడు వివిధ ప్రాంతాల్లో స్థిరపడినప్పటికీ తమకు విద్యాబుద్ధులు నేర్పిన పాఠశాల పట్ల ఉన్న మమకారాన్ని చాటుకున్నారు. తమ చిన్ననాటి తీపి జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ, తాము చదువుకున్న పాఠశాల అభివృద్ధికి తమ వంతు సహకారం అందించాలనే గొప్ప సంకల్పంతో ముందుకొచ్చారు. తిమ్మంపేట గ్రామ ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి, విద్యార్థుల అభ్యున్నతికి, పాఠశాలకు పూర్వ వైభవం తీసుకురావడానికి నిరంతరం కృషి చేస్తున్న గ్రామ సర్పంచ్ మోడెం శ్రీలత మల్లేశం ని పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానించారు. పాఠశాల అభివృద్ధి, విద్యార్థుల సంక్షేమం, మెరుగైన విద్యా వసతుల కల్పన కోసం .20 వేలు ఆర్థిక విరాళాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ.. తమ జీవితాలకు పునాది వేసిన ప్రభుత్వ పాఠశాల అభివృద్ధిలో భాగస్వాములు కావడం ఎంతో ఆనందంగా ఉందని, తాము చదువుకున్న పాఠశాలలో నేటి పేద, మధ్యతరగతి విద్యార్థులు సైతం నాణ్యమైన ప్రభుత్వ విద్యను అభ్యసించి ఉన్నత స్థాయికి ఎదగలన్నదే తమ ఆకాంక్ష అని తెలిపారు. పాఠశాల అభివృద్ధి కోసం భవిష్యత్తులోనూ తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని పేర్కొన్నారు.సర్పంచ్ మోడెం శ్రీలత మల్లేశం మాట్లాడుతూ 27 సంవత్సరాల క్రితం మా గ్రామ ప్రభుత్వ పాఠశాలలో విద్యాభ్యాసం చేసి, నేడు వివిధ ప్రాంతాల్లో స్థిరపడినప్పటికీ తమకు విద్య నేర్పిన పాఠశాలను మరచిపోకుండా, చిన్ననాటి తీపి జ్ఞాపకాలను గుర్తుచేసుకుంటూ పాఠశాల అభివృద్ధి కోసం ఆర్థిక సహకారం అందించడం ఎంతో అభినందనీయమని అన్నారు.చదువుకున్న పాఠశాల పట్ల ఇంతటి కృతజ్ఞత భావం ఆత్మీయత కలిగి ఉండటం నేటి తరానికి గొప్ప ఆదర్శమని కొనియాడారు. పూర్వ విద్యార్థులు అందించిన రూ.20 వేల విరాళం పాఠశాల అభివృద్ధికి, విద్యార్థుల సంక్షేమానికి ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు.గ్రామంలోని నిరుపేద కుటుంబాల పిల్లలకు నాణ్యమైన ప్రభుత్వ విద్య అందించడంతో పాటు, పాఠశాలలో మెరుగైన వసతులు కల్పించి, విద్యార్థుల ప్రతిభను వెలికితీసి, మన ప్రభుత్వ పాఠశాలకు పూర్వ వైభవం తీసుకురావడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ మహత్తర కార్యక్రమానికి సహకరించిన 1998-99 బ్యాచ్ పూర్వ విద్యార్థులందరికీ పేరుపేరునా హృదయపూర్వక ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలియజేశారు.నిజమైన అభిమానం అంటే మనకు విద్యాబుద్ధులు నేర్పిన పాఠశాలను మరచిపోకుండా, దాని అభివృద్ధికి మన వంతు బాధ్యతగా సహకరించడమేనని ఈ పూర్వ విద్యార్థులు చాటి చెప్పారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మోడెం శ్రీలత మల్లేశం వార్డు మెంబర్ భాషాబోయిన సురేష్ 1998-99 బ్యాచ్ పూర్వ విద్యార్థులు దండు శోభన్, కడారి శ్రీనివాస్, పల్లకొండ రాజు, ఈదుల కృష్ణ, తెప్ప రాజు, కొల్లిపాక రమేష్, ఈదుల గణపతి, ఓర్సు రవి, శివరాత్రి రవీందర్, కొలిపాక రమేష్ ,దండు చిరంజీవి ముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు.

శ్రీ భద్రకాళి అమ్మవారి ఆలయంలో భక్తుల సందడి

మాడిశెట్టి నతీష్, రమేష్ చంద్ భంగ్, పేరాల శ్రీనివాస రావు, ప్రధానార్చకులు భద్రకాళి శేషులు పూర్ణకుంభంతో ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా గవర్నర్ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహింపజేశారు. పూజానంతరం ఆలయ మహామండపంలో అర్చకులు, వేదపండితులు మహదాశీర్వచనం నిర్వహించి అమ్మవారి శేషవస్త్రములు బహూకరించి ప్రసాదములు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు మార్తినేని ధర్మారావు, బి.జె.పి వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ తదితరులున్నారు. అనంతరం దేవాలయమును శ్రీశ్రీశ్రీ చిన్నజీయర స్వామి వారి సందర్శించారు. ఆలయానికి విచ్చేసిన శ్రీ జీయర స్వామివారిని దేవాలయ అధికారులు, ధర్మకర్తలు మరియు అర్చకులు పూర్ణకుంభం, వేదస్వస్తి మంగళవాద్యాలతో ఘనస్వాగతం పలికారు. ముందుగా గోకులంలోని గోవులకు ప్రదక్షిణ చేసి పశుగ్రానం పెట్టి తదుపరి వల్లభ గణపతిని దర్శించిన అనంతరం ఆయలంలో ప్రవేశించి ప్రదక్షిణ చేసి గర్భాలయంలోకి ప్రవేశించి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దేవాలయ మహామండపంలో భక్తులను ఉద్దేశ్యించి తమ అనుగ్రహ భాషణం చేశారు. ఈ కార్యక్రమంలో అనేక మంది భక్తులు జీయరస్వామివారి భాషణం ఆలస్తిగా ఆలకించారు. అమ్మవారిని దర్శించుకున్న ప్రముఖులలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి మరియు మాజీ ఎమ్మెల్యే దాస్యం వినయ భాస్కర్ తదితరులు ఉన్నారు. ఆదివారం కూడా కావడంతో భక్తులు అమ్మవారి దర్శనానికి పోటెత్తారు.

వార్డు మెంబర్స్ ఫోరం మండల అధ్యక్షుడిగా నయీముద్దీన్ ఏకగ్రీవ ఎన్నిక



మహదేవపూర్, నవంబర్ 22 (జనంసాక్షి): నవంబర్ మహదేవపూర్ మండల వార్డు మెంబర్స్ ఫోరం అధ్యక్షుడిగా మహమ్మద్ నయీముద్దీన్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం ఉదయం నిర్వహించిన సమావేశంలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన వార్డు సభ్యులు నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా రెవెల్లి రాకేష్, ఉపాధ్యక్షుడిగా గోగుల నగేందర్ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నియోజకవర్గ ఇన్‌చార్జి మారపల్లి కృష్ణమూర్తి, జయశంకర్ భూపాలపల్లి జిల్లా కన్వీనర్ రమణ కుమార్ హాజరయ్యారు. ఫోరం మహదేవపూర్ మండల ఇన్‌చార్జి పడాల రాజమౌళి ఆధ్వర్యంలో ఎన్నికల కార్యక్రమం నిర్వహించారు.

ఎన్నికల హామీల అమలుపై పాలకుల నిర్లక్ష్యం

- ఎంఐఎం పట్టణ ఇమ్రోజ్

బెల్లంపల్లి, నవంబర్ 22, (జనంసాక్షి) : ఎన్నికల హామీల అమలుపై పాలకులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఎంఐఎం పట్టణ అధ్యక్షుడు ఎండీ ఇమ్రోజ్ ఆరోపించారు. ఆదివారం ఆయన బెల్లంపల్లి పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బెల్లంపల్లి పట్టణంలో మైనార్టీ ఫంక్షన్ హాల్ నిర్మాణం, ఖబ్రస్థాన్ ఆధునీకరణ, మైనార్టీలకు రాజకీయ ప్రాధాన్యతపై ఎన్నికల సమయంలో హామీలు ఇచ్చి ఇప్పటివరకు అమలు చేయలేదని ఆరోపించారు. హామీల అమలులో నిర్లక్ష్యం వల్ల బెల్లంపల్లి పట్టణంలో మైనార్టీ ఫంక్షన్ హాల్ కలగానే మిగిలిపోతుందా అని ప్రశ్నించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు అధికారం చేపట్టాక మైనార్టీల సమస్యలపై ఎందుకు నిర్లక్ష్యం అని ప్రశ్నించారు. మైనార్టీ ఫంక్షన్ హాల్ నిర్మాణం ఎన్నో ఏళ్లుగా హామీలకే పరిమిత మవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు.

కాంగ్రెస్‌లోకి జూబ్లీ నగర్ వార్డు సభ్యులు

- ఎమ్మెల్యే గండ్ర సమక్షంలో ముగ్గురు వార్డు సభ్యుల చేరిక



జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, (జనంసాక్షి): రేగొండ మండలంలో బీఆర్ఎస్‌కు మరో ఎదురుదెబ్బ తగిలింది. జూబ్లీ నగర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ వార్డు సభ్యులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. గ్రామానికి చెందిన వార్డు సభ్యులు లింగంపల్లి వసంత, లింగారావు, జంగిడి రమేష్ ఆదివారం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు సమక్షంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీ అనుసరిస్తున్న ప్రజా సంక్షేమ విధానాలు, రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై పార్టీలో చేరినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తోందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తూ రాష్ట్ర అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తోందన్నారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని, గ్రామాల అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన నాయకులకు తగిన గుర్తింపు, సముచిత గౌరవం కల్పిస్తామని భరోసా ఇచ్చారు. పార్టీ బలోపేతానికి నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

అనంతరం రూపురెడ్డిపల్లి గ్రామంలో మ్యాక్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ప్రారంభించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ధాన్యం కొనుగోళ్లు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నేటి నుండి ఇందిరమ్మ బీమా దరఖాస్తుల స్వీకరణ

తిర్యాణి ఎంపీడీఓ నాగేష్



తిర్యాణి, నవంబర్22(జనం సాక్షి) : ప్రభుత్వ సూచనల మేరకు తిర్యాణి మండలంలో సోమవారం నుంచి ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకానికి సంబంధించిన దరఖాస్తుల స్వీకరణ ప్రారంభం కానుందని ఎంపీడీఓ (ఎంపీడీఓ) నాగేష్ తెలిపారు. సోమవారం మండల కేంద్రంలో ఈ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించనున్నట్లు ఆయన వెల్లడించారు. అలాగే మండలంలోని ఆయా గ్రామ పంచాయతీలలో దరఖాస్తుల స్వీకరణకు ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు. అర్హులైన కుటుంబాలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీఓ నాగేష్ సూచించారు.

ఉనికి కోసం ఆరాటం అసత్యాలతో పోరాటం



టేకుమట్ల నవంబర్ 22 (జనంసాక్షి) : రాజకీయంగా ప్రజల్లో ఉనికిని కాపాడుకోవాలనే ఆరాటంతో బీఆర్ఎస్ నాయకులు అసత్య ప్రచారాలకు తెరలేపుతున్నారని కాంగ్రెస్ పార్టీ టేకుమట్ల మండల నాయకులు తీవ్రస్థాయిలో విమర్శించారు. నిన్న బీఆర్ఎస్ నాయకులు పత్రికా ప్రకటన విడుదల చేస్తూ టేకుమట్ల మండలంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన 40 మంది కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీలో చేరినట్లు ప్రకటించడం పూర్తిగా అవాస్తవమని, ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నమని వారు ఖండించారు. నిజంగా కాంగ్రెస్ పార్టీ నుంచి బీఆర్ఎస్ పార్టీలోకి 40 మంది కార్యకర్తలు చేరితే, ఆ కార్యకర్తలు ఎవరు? మండలంలోని ఏయే గ్రామాల నుంచి ఎంతమంది వెళ్లారు? వారి పేర్లు ఏమిటి? అనే పూర్తి వివరాలను ప్రజల ముందు వెల్లడించాలని కాంగ్రెస్ నాయకులు సవాల్ విసిరారు. 40 మంది కాదు కదా, కనీసం నలుగురు కార్యకర్తలు చేరినా వారి పేర్లు, గ్రామాల వివరాలతో సహా ఆధారాలు బయటపెట్టాలని డిమాండ్ చేశారు. ఎలాంటి ఆధారాలు లేకుండా నోటికి వచ్చిన సంఖ్యలను ప్రకటిస్తూ పత్రికా ప్రకటనలు చేయడం రాజకీయ దిగజారుడుతనానికి నిదర్శనమని మండిపడ్డారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి దాసారపు సదానందం మాట్లాడుతూ.. బీఆర్ఎస్ నాయకులు తమ రాజకీయ ఉనికిని కాపాడుకోవడానికి ఇలాంటి అసత్య ప్రచారాలను ఆశ్రయించడం విడ్డూరంగా ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ నుంచి బీఆర్ఎస్‌లోకి 40 మంది చేరారంటూ చేస్తున్న ప్రచారంలో ఏమాత్రం వాస్తవం లేదని స్పష్టం చేశారు.